తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 207 | బుధవారం 18–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in

# మూడు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం

- బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య బిల్లులకు ఆమోదం
- ఎలాంటి చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించిన శాసనసభ
- లగచర్ల ఘటనపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ పట్టు



**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

శాసనసభ మూడు ప్రభుత్వ బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, విశ్వవిద్యాలయాల చట్టసవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులకు ఆమోదం తెలిపింది. క్రీడా విశ్వవిద్యాలయ బిల్లును ముఖ్యమంత్రి తరపున దేవాదాయశాఖా మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉద్దేశాలు, లక్ష్యాలను మంత్రి వివరించారు. ఈ దశలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. పరిశ్రమల కోసం భూసేకరణ, రైతుల అక్రమ అరెస్టులపై తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని చర్చకు చేపట్టాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. ప్లకార్డులతో సభలో ఆందోళనకు దిగారు.ఇదే సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయనందుకు తాము ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు విషయమై బీజేపీలో పట్టుబట్టింది. ఇరు పార్టీల సభ్యులు సభలో నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్యే కాంగ్రెస్ సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్రీడా విశ్వవిద్యాలయం బిల్లుపై చర్చలో పాల్గొన్నారు. విపక్ష సభ్యుల ఆందోళనపై స్పందించిన శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని, పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని మండిపడ్డారు.సభా హక్కుల ఉల్లంఘన నోటీసును సభాపతి నిబంధనల మేరకు చేపడతారని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళన మధ్యే బిల్లులను ఆమోదానికి పెట్టారు. మంత్రి కొండా సురేఖ ప్రవేశపెట్టిన క్రీడా విశ్వవిద్యాలయ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లును సీఎం తరపున మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టారు. జీఎస్టీ చట్ట సవరణ బిల్లును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య రెండు బిల్లులపై ఎలాంటి చర్చ లేకుండానే శాసనసభ ఆమోదం తెలిపింది. పర్యాటక విధానంపై స్వల్ప చర్చ అనంతరం సభను రేపటికి శాసనసభాపతి వాయిదా వేశారు.బీఆర్ ఎస్ శ్రేణుల నిరసనలు

మంత్రుల నిలదీత : లగచర్ల ఘటన, రైతుకు బేడీలు వేయడంపై రెండో రోజు బీఆర్ఎస్ సభ్యులు నిరసనలు తెలిపారు. శాసనసభకు నల్లదుస్తులు, బేడీలతో వచ్చి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేపట్టారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లుపై చర్చను ప్రారంభించగా.. లగచర్లపై చర్చించాలని బీఆర్ ఎస్ శ్రేణులు పట్టుబట్టారు. నినాదాలతో ఉభయ సభలను హోరెత్తించారు.బీఆర్ఎస్ సభ్యుల వైఖరిని మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తీవ్రంగా ఖండించారు.



## రాష్ట్రపతికి స్వాగతం పలికిన సీఎం రేవంత్

- హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- శీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన రాష్ట్రపతి
- ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. మంగళవారం హకీంపేట్ విమానాశ్రయంలో ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా భారీ కాన్వాయ్‌తో సికింద్రాబాద్ బొల్లా లోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లనున్నారు. తొలుత ఏపీలో ఇవాళ జరిగిన ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో సుమారు 49 ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం ఏపీలోని గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో హకీంపేటకు వచ్చారు. రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ముఖ్యమంత్రి, గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులు, అధికారులు ఉన్నారు. ఈరోజు నుంచి ఈ నెల 21 వరకు సికింద్రబాద్‌లోని బొల్లారంలో ద్రౌపది ముర్ము ఉండనున్నారు. ఈనెల 18న రాష్ట్రపతి నిలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం, అధికారులు, పౌరులతో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించనున్నారు.



## హరీష్ రావు v/s మల్లు భట్టి విక్రమార్క

- తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు ప్రారంభంతోనే రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై చర్చ..
- అటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇటు మాజీ మంత్రి హరీష్ రావు వాదనలు..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు ప్రారంభంతోనే రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై వాడి వేడీ చర్చ మొదలైంది. అటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇటు మాజీ మంత్రి హరీష్ రావు వాదనలతో అసెంబ్లీ దద్దరిల్లింది. సభలో బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన చేపట్టారు. డిప్యూటీ సీఎం నీ సభలోకి పిలవాలని డిమాండ్ చేశారు. అనంతరం అసెంబ్లీలో వచ్చిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ఏడాది 52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రశ్నోత్తరాల లో ఎలా ఉండాలి అనేది హరీష్ రావుకి తెలియదని అనుకుంట అని భట్టి విక్రమార్క అన్నారు. షార్ట్ డిస్కషన్‌లో లాగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అప్పులపై చర్చకు మేం సిద్ధమని తెలిపారు. మీలాగా మేము వెనక్కి పోమన్నారు. ప్రజల కోసం పని చేసే మాపై ప్రివిలేజ్ మోషన్ అంట అని మండిపడ్డారు. అధికారం పోయాకా.. అంత మర్చిపోయారని తెలిపారు. అలా శాసించడం ఏంటి అధ్యక్ష చైర్ నీ అని భట్టి

మిగతా 2లో

## ఏ-1 గా కేటీఆర్!

- ఫార్ములా –ఈ కార్ రేసు కేసులో..
- ఏ–2గా ఐఏస్ అరవింద్



**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ పాలిటిక్స్‌లో ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారం కలకలం రేపుతోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసుకు రంగం సిద్ధం అవుతున్నది. ఆయనపై కేసుకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏసీబీకి లేఖ రాసినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఎఫ్ఐఆర్ నమోదుకు ఏసీబీ సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఏ1 గా కేటీఆర్, ఏ2గా పురపాలక శాఖ అప్పటి స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్ పేరును చేర్చబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే ఏసీబీ (ఏసీబీ) స్పీడ్ పెంచబోతున్న నేపథ్యంలో ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో ఉన్నతాధికారులు భేటీ కావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఏ క్షణంలో ఏం జరగబోతున్నదనే దానిపై ఇటు బీఆర్ఎస్‌లో అటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఉత్కంఠగా మారింది.

**అసెంబ్లీ సెషన్స్ తర్వాత రంగంలోకి..**

నిన్న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కేటీఆర్‌పై ఏసీబీ విచారణతో తలెత్తే రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఏడాది పాలనపై ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ ఉన్న తరుణంలో కేటీఆర్ అరెస్టు చేస్తే ఎలాంటి పరిణామాలు జరుతాయనే ఆలోచనలో అధికార పక్షం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ఏసీబీ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతున్నదని పక్కాగా అన్ని అనుమతులు, ప్రొసీజర్స్‌తో కేటీఆర్ అరెస్టు ఉండబోతున్నదనే చర్చ వినిపిస్తోంది. తండ్రి, కొడుకులకు వ్యూహాత్మకంగా చెక్..గత ప్రభుత్వ నిర్ణయాల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ ,

మిగతా 2లో

## హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

- హైడ్రా ఏర్పడక ముందుకు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం
- చెరువుల పరిరక్షణకు పాటుపడతాం
- అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతాయి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

02



## బీఆర్ఎస్ నేతల నిరసనపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

బీఆర్ఎస్ నేతల నిరసనపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బేడీలు వేశాడు తప్పా కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదన్నారు. కేటీఆర్, హరీష్ దొరతనం మరోసారి బయటపడిందన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదన్నారు. నిరసనల్లో కూడా తమ దురంకారాన్ని ప్రదర్శించారన్నారు. రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదని మంత్రి మండిపడ్డారు. టీఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారన్నారు.

మిగతా 2లో





### ఈ-కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చకు సిద్ధం

- ఈ-ఫార్ములా కార్ రేసింగ్ అంశంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- టే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఈఫార్ములా కార్ రేసింగ్ అంశంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని

మిగతా 2లో



## మహిళా సంఘాలకు శుభవార్త..

- తెలంగాణ తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్
- కానుకను ఫైనల్ చేసిన సీఎం రేవంత్
- త్వరలోనే ఉచితంగా పంపిణీ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలోని మహిళలకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. కొత్త ఏడాదిలో సరికొత్త కానుక అందించనుంది. ఈ మేరకు కానుకను తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఫైనల్ చేశారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుంచాలనే లక్ష్యంగా పారిపాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్.. మహిళా సమాఖ్య సంఘ సభ్యులకు యూనిఫాం చీరలు ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్రంలోని 63 లక్షల మంది మహిళా సంఘ సభ్యులకు ఉచితంగా యూనిఫాం చీరలు ఇవ్వాలని డిసైడ్ అయింది. ఈ యూనిఫాం చీరల కోసం ప్రత్యేకంగా డిజైన్ల కూడా ప్రభుత్వం రూపొందించింది. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మహిళా సమాఖ్య సంఘాల కోసం తయారు చేసిన యూనిఫాం చీరలను డిసెంబర్ 12న మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు చూపించారు.

తాజాగా ఆ చీరల డిజైన్ ఫైనల్ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డికి చూపించారు. మంత్రి సీతక్క ఫైనల్ చేసిన చీరలను నేడు సెక్రటేరియట్‌లో రేవంత్ రెడ్డికి చూపించారు. లైట్ బ్లూకలర్ రంగులో ఉన్న ఈ చీరల అంచులో జాతీయ జెండా రంగులో ఉండేలా మూడు రంగులను డిజైన్ చేశారు. చీరలను స్వయం సహాయక సంఘాల మహిళలకు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఇవ్వనున్నారు. ముఖ్యమంత్రికి చీరలు చూపించిన వారిలో మంత్రులు సీతక్కతో పాటుగా పొన్నం ప్రభాకర్ గౌడ్, పొంగులేటి

మిగతా 2లో

# ఏ-1 గా కేటీఆర్!

మొదటి పేజీ తరువాయి



మాజీ మంత్రి కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు పకడ్బందీగా ముందుకు వెళ్తోంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్తు ఒప్పందాలపై, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో తప్పిదాలపై జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదికతో పాటు ఫార్ములా ఈ కార్ రేసు అంశంలో గవర్నర్ ఇచ్చిన అనుమతిని ఏసీబీకి పంపాలని ఒకే రోజు నిర్ణయించడం ఆసక్తిగా మారింది. అలాగే విద్యుత్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రస్తుత సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టి చర్చించాలని భావిస్తోంది. ఇక ఈ అంశంలో మాజీ సీఎం కేసీఆర్‌పై తీసుకునే యాక్షన్‌పై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటన చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



కూల్చివేతలపైహైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతాయన్న ఆయన అయితే హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మా ణాల జోలికి వెళ్లబోమని స్పష్టత ఇచ్చారు. మంగళవారం కామని చెరువు. మైసమ్మ చెరువులను ఆయన పరిశీలించి.. మీడియాతో మాట్లాడారు. హైడ్రా ఏర్ప దకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం. జులై తర్వాత.. అంటే హైడ్రా ఏర్పాటు తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం. గతంలో అను మతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్నవాటి వైపు కూడా వెళ్లం. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదు అని ప్రకటిం చారాయన. అలాగే, కొత్తగా తీసుకున్న అనుమతుల సుహైడ్రా తనిఖీలు చేస్తుందని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పనిచే స్తుందని స్పష్టత ఇచ్చారు. హైడ్రా ఎప్పుడూ పేదవాళ్లు,చిన్నవాళ్ల జోలికి పోదు. ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేసిన నమ్మొద్దు అని ప్రజలకు రంగనాథ్ విజ్ఞప్తి చేశారు

# బీఆర్ఎస్ నేతల నిరసనపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



కనీసం అప్పుడు అధికారుల మీద చర్యలు లేవని.. రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయి చర్యలు కూడా తీసుకున్నారన్నారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్‌పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటని ప్రశ్నించారు. గతంలో వెల్‌లోకి వస్తే సభ నుంచి సస్పెండ్ చేసేవారన్నారు. కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబంధనలనే వాళ్లు కాలరాస్తున్నారని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన వీళ్ళు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు. సంగారెడ్డిలో బేడీలు వేసిన అధికారులపై ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందన్నారు.



# ఈకార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని వెల్లడించారు. కేబినెట్‌లో మాట్లాడటం సరికాదని.. సభలో చర్చ చేద్దామంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈకార్ రేసింగ్‌పై విచారణకు గవర్నర్ ఆమోదంపై కేటీఆర్ తొలిసారి స్పందించారు. ఎవరి జైల్లో పెట్టాలని చూడటం ప్రభుత్వం చేయాల్సిన పనికాదన్నారు. తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, గురుకుల పాఠశాలల నుంచి మొదలుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సమస్యల పైన వారికి ప్రభుత్వం చేసిన కార్యక్రమాల పైన చర్చ పెట్టాలన్నారు.ప్రజా సమస్యల పైన చర్చించిన తర్వాత.. రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్న స్కాములపైన... ఫార్ములా ఈ వంటి అంశాల పైన చర్చించినా తాము సిద్ధమన్నారు. కొడంగల్ ప్రజల కోసం నిలబడిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ఉక్కుమనిషిగా మారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భవిష్యత్తులో తుక్కుతుక్కు చేస్తాడన్నారు. భవిష్యత్తులో లగచర్ల నుంచే జైత్రయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ నుంచి మొదలుకొని అన్ని హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు.రైతు రుణమాఫీ ఎక్కడ 100 శాతం పూర్తి కాలేదని.. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డి పల్లె కానీ లేదా తెలంగాణలోని ఏ గ్రామంలోనైనా ఈ సవాల్‌కు సిద్ధమని చెబితే ముఖ్యమంత్రి పారిపోయాడంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణలో 30 శాతం కూడా రైతు రుణమాఫీ కాలేదు.. కానీ రాహుల్ గాంధీ నుంచి మొదలుకొని కాంగ్రెస్ కార్యకర్త దాకా సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారన్నారు. రుణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రైతులు కచ్చితంగా కాంగ్రెస్‌కి బుద్ధి చెబుతారన్నారు. ఒక్క ఏడాది కాలంలోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై హామీలను అమలు చేయలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. కేసీఆర్ బయటకు రావాలని రేవంత్ రెడ్డి అడుగుతున్నారని.. ఆయనది కేసీఆర్ స్థాయి కాదని తీవ్రంగా వ్యాఖ్యానించారు. పట్నం నరేందర్ రెడ్డి తో పాటు లగచర్ల రైతుల బెయిల్ కోసం అన్ని రకాలుగా మా పార్టీ ముందు నుంచి కొట్లాడుతుందన్నారు.ఇప్పటికే వారి బెయిల్‌కి సంబంధించిన వాదనలు పూర్తి అయ్యాయన్నారు. రేపు కోర్టులో మాకు న్యాయం లభిస్తుందన్న నమ్మకం ఉన్నదన్నారు. లగచర్ల బాధితులకు మేము అండగా ఉంటామన్నారు. దేశంలో జమిలీ ఎన్నికలు వస్తాయి అంటున్నారని.. అలా వస్తే మరో రెండేళ్లు మాత్రమే ఈ ప్రభుత్వం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తప్పకుండా ఓడించి మనమే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ అన్నారు.

# హరీష్ రావు v/s మల్లు భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి



మండిపడ్డారు. సభాపతి అంటే గౌరవం ఉండొద్దా? అన్నారు. బీఏసీ లో పదేళ్లు ఏం చేశారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకేం చర్చ చేయాలో స్పీకర్ కి ఇవ్వండి అని అప్పట్లో చెప్పే వారన్నారు. నిన్న మేము కూడా అదే చెప్పామన్నారు. స్పీకర్ కి మీరు ఏం చర్చ చేయాలని అనుకుంటున్నారో ఇవ్వండి అని చెప్పామన్నారు. లేదు... అది కరెక్ట్ కాదు.. అని వాకౌట్ చేశారని గుర్తుచేశారు. పోచారం స్పీకర్ గా ఉన్నప్పుడు నిర్ణయం ఆయన చేసుకున్నారని తెలిపారు.
కానీ గడ్డం ప్రసాద్ చెప్పింది మాత్రం లేదు.. మేము వినం అంటున్నారని భట్టి తెలిపారు. పోచారంకి ఒక గౌరవం... స్పీకర్ గా ప్రసాద్ కుమార్ కి ఇచ్చే గౌరవం ఇదా..? అని ప్రశ్నించారు. ఇదేం పద్ధతి? అని మండిపడ్డారు. మీరు శాసించినట్టు సభ నడవదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష కోట్ల అప్పు చేయలేదు.. రూ.52 వేల కోట్లు అప్పు చేశామన్నారు. అప్పులకు 65 వేల కోట్లు కట్టామన్నారు. రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టారన్నారు. అప్పులు కడుతూ... పెండింగ్ బిల్లులు చెల్లిస్తూ పోతున్నామన్నారు. రూ.40 వేల కోట్లలో 14 వేల కోట్లు చెల్లించామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వాళ్ళు దీన్ని తప్పు పట్టరని తెలిపారు. ధాన్యం కొన్న మూడు రోజులకే డబ్బులు ఇస్తున్నామని తెలిపారు. మీ మోకానికి పదేళ్లలో ఎప్పుడైనా ఇచ్చారా..? అని మండిపడ్డారు. బోనస్ కూడా సన్నాలకి ఇస్తున్నామన్నారు. మ నియోజక వర్గం లో చిట్టిబాబు అనే రైతు నాకు మేసేజ్ పెట్టారు..బోనస్ నాకు వచ్చింది... మంచి జరిగింది అని భట్టి తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అప్పులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు శాసనసభలో ఘాటుగా స్పందించారు. ఏడాదికి రూ.52 వేల కోట్లు మాత్రమే రుణం తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న రుణాలు రూ. 51 వేల 277 కోట్లు. ఈ ఉదయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ కూడా తీసుకున్నాను. ఇవాళ కలిపితే మరో రూ. 3 వేల కోట్లు. అంటే రూ. ఎఫ్ఆర్‌బీఎం కింద 55, 277 కోట్లు తీసుకున్నారు. రూ. 61,991 కోట్లు కార్పొరేషన్ హామీల కింద తీసుకోగా మరో రూ. 10,099 కోట్లు హామీలు లేకుండానే తీసుకున్నారు. మొత్తంగా ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ. 1,27,208 కోట్లు.. ఇలాగే కొనసాగితే 5 ఏళ్లలో రుణం రూ. 6,36,040 కోట్లు అని హరీష్ రావు తెలిపారు.



# మహిళా సంఘాలకు శుభవార్త..

మొదటి పేజీ తరువాయి

శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు. ఈ మేరకు మంత్రి సీతక్క ట్వీట్ చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు సహచర మంత్రులు అసెంబ్లీ ఛాంబర్‌లో స్వయం సహాయక మహిళా సమూహాలకు ఉచితంగా పంపిణీ చేయబోయే చీరల డిజైన్లను సమీక్షించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలోని 63 లక్షల స్వయం సహాయక సమూహాల మహిళలకు ప్రతి సంవత్సరం రెండు చీరలను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చీరలను తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌లూమ్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా ఉత్పత్తి చేయనున్నారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో భాగంగా డిజైన్లను పరిశీలించారు.' అని సీతక్క ట్వీట్ చేశారు. కాగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం ను మొబైల్ యాప్ లో నమోదు చేయాలి

- **ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు చేపట్టాలి**
- **జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.**

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



ఇంద్ర మహిళ పథకంలో భాగంగా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సర్వేయర్లు ఇంటింటికి తిరిగి సక్రమంగా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 7674961606కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలియజేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ పరిధిలోని వార్డ్ అధికారిని, గ్రామాలలో ఉండేవారు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి సందేహాలు నివృత్తి తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సమగ్ర ఇంటింటి సర్వే, గ్రూప్II పరీక్షలు విజయవంతంగా నిర్వహించి నందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.

# దుకాణంలో పొగలు... కాలిపోయిన సామాగ్రి

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామ సమీపంలో రెక్సిన్ వర్క్ షాపు పూర్తిగా అగ్నికి దగ్ధమైంది. మంగళవారం నాడు ఉదయం దాదాపుగా 10 గంటల సమయంలో షాపులో నుండి పొగలు రావడంతో చుట్టుపక్కన వాళ్ళు వెళ్లి చూడగా షాపులో నుండి దట్టంగా పొగలు వస్తుండడంతో వారు భయభ్రాంతులకు గురై వెంటనే నీళ్లతో మంటలను ఆర్పి షాపు తాళం విరగొట్టి లోపలికి వెళ్లి చూడగా లోపల ఉన్న సామాగ్రి మొత్తం పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. వివరాల్లోకి వెళితే అజీజ్ నగర్ రహదారి సమీపంలో ఉన్న రోడ్డు పక్కన అబ్దుల్లా అనే వ్యక్తి బైక్ లకు సీట్ కవర్లు మరియు ట్యాంక్ కవర్లు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం నాడు జరిగిన అగ్ని ప్రమాదంలో అతని సామాగ్రి మొత్తం అగ్నికి పూర్తిగా కాళీ బూడిద అయిపోయాయి. సమాచారం అందుకున్న యజమాని అబ్దుల్లా వచ్చి చూడగా సామాగ్రి మొత్తం కాలిపోవడంతో వారు బోరున విలపించారు, రెక్కడితే కానీ డొక్కాడని జీవితాలు అని ఈ ప్రమాదంతో వారి జీవనం ప్రశ్నర్థకంగా మారింది అని దయచేసి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు. స్థానికులను అడిగి చూడగా విద్యుత్ ఘాతంతోనే దుకాణంలో షాక్ సర్కిట్ జరిగి ఉంటుందని తెలిపారు.



# లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?.. సంధ్య థియేటర్‌కి షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 4న రాత్రి పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ నోటీసులు జారీ చేశారు. దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.
థియేటర్‌కు ఇరువైపులా రెస్టారంట్‌లు ఉన్నాయని, నటులొస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ రిపోర్టు సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, 35ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తోన్న యాజమాన్యం .. రద్దీని నియంత్రిచేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చారు.



# జూన్ 2న టిమ్స్ ప్రారంభం: మంత్రి

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎర్రగడ్డలోని ఛాతీ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిని వచ్చే ఏడాది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమతో కలిసి మంత్రి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం శంకుస్థాపన చేసినప్పటికీ ఆసుపత్రుల నిర్మాణం కోసం రూ.100 కోట్ల నిధులు తాము కేటాయించామని చెప్పారు. అల్వాల్, ఎల్‌బీనగర్ టిమ్స్ ఆసుపత్రులకు ఎన్‌ఓసీలు తాను ఇప్పించానన్నారు. ఆసుపత్రి ఆవరణలో ధర్మశాల, రూ.5కే భోజన కేంద్రం, ప్రార్థనా మందిరాల నిర్మాణం కూడా చేపట్టే యోచన ఉన్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహకారంతో అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు.

**గోషామహల్ స్టేడియం ఆవరణలో నూతన ఉస్మానియా ఆసుపత్రి**

గోషామహల్ స్టేడియం ఆవరణలో నూతనంగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని కూల్చకుండా కొత్తది నిర్మించే యోచన చేస్తున్నామన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో పడకల స్థాయిని 2020 వరకు పెంచనున్నామన్నారు. వచ్చే సంవత్సరం ఆగస్టు నాటికి అల్వాల్ టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని, ఎల్‌బీనగర్ టిమ్స్ నిర్మాణంలో వేగం పెంచుతామని చెప్పారు. ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, సీఈ రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.



# లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు..

- **నిరసనల మధ్య 3 బిల్లులకు ఆమోదం**

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ శాసనసభ సమావేశాలు విపక్షాల నిరసనల మధ్య కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం భారాస, భాజపా డిమాండ్ చేశాయి. భారాస, భాజపా సభ్యుల నిరసనల మధ్యే శాసనసభ మూడు కీలక బిల్లులను ఆమోదించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలపడం గమనార్హం. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# నిరసనలు.. నినాదాలు



హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై చర్చించాలని భారాస ఎమ్మెల్యేలు పట్టుపట్టడంతో శాసనసభలో సోమవారం గందరగోళమేర్పడింది. విపక్ష సభ్యులు ప్లకార్డులతో నినాదాలు చేశారు. స్పీకర్ అనుమతించకపోవడంతో.. పోడియం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో స్పీకర్ సభను మంగళవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ఉదయం ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు బకాయిల చెల్లింపుపై మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. ఈ అంశంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని భారాస ఎమ్మెల్యేలు పట్టుపట్టారు. వారు ఆశించిన స్పందన రాకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ శాసనసభ నుంచి వాకౌట్ చేశారు. తర్వాత మళ్లీ ప్రశ్నోత్తరాల్లో పాల్గొన్నారు. ప్రశ్నోత్తరాల అనంతరం సభకు స్పీకర్ విరామం ప్రకటించారు. ఈ సమయంలో భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితరులు సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి ప్రభుత్వంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ నోటీసులిచ్చారు. తర్వాత శాసనసభ నిర్వహణపై బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. విరామం అనంతరం సభలో పర్యాటకంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన సమస్యలుండగా.. పర్యాటకంపై చర్చ చేపట్టడం సరైంది కాదని, లగచర్ల రైతుల సమస్యలపై చర్చించాలని భారాస ఎమ్మెల్యేలు కోరారు. సభాపతి నిరాకరించడంతో.. రైతులకు బేడీలు వేసిన ఫొటోలున్న ప్లకార్డులను భారాస సభ్యులు సభలో ప్రదర్శించారు. వారి నినాదాలతో సభ దద్దరిల్లింది.ఈ దశలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సభలో ప్లకార్డులు ప్రదర్శించకూడదని, నినాదాలు చేయకూడదని స్పష్టం చేశారు.

అయినా నిరసనలు ఆగలేదు. అచర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్లకార్డులతో నిరసనలు తెలపడం పద్ధతి కాదని సూచించారు. సభ్యుల నుంచి ప్లకార్డులను తొలగించాలని సభాపతిని మంత్రి కోరారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సభలో గౌరవ మర్యాదలు ఉండాలన్నారు. భట్టి మాట్లాడుతుండగానే.. భారాస సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించవద్దని స్పీకర్ వారికి సూచించారు. మీరు కూర్చుంటే మాట్లాడే అవకాశమిస్తామని హరీశ్‌రావుకు చెప్పారు. ఈ సమయంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సభలోకి వచ్చారు. భారాస నిరసన కొనసాగుతుండగానే.. పర్యాటక విధానంపై మాట్లాడాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు సభాపతి సూచించారు. జూపల్లి ప్రసంగిస్తుండగా.. భారాస సభ్యులు మరింత గట్టిగా నినాదాలు చేశారు.

దీంతో వారిని బయటకు పంపించేందుకు భారీగా మార్షల్‌స్‌ను మోహరించారు.వారి నుంచి ప్లకార్డులు తీసుకోవడానికి మార్షల్స్ ప్రయత్నించడంతో తోపులాట జరిగింది. మార్షల్‌స్‌ను నెట్టుకుంటూ భారాస సభ్యులు సభాపతి స్థానం దగ్గరకు వచ్చారు. ఈ పరిస్థితుల్లో.. సభను మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. నినాదాలు చేస్తూనే భారాస ఎమ్మెల్యేలు బయటకు వచ్చారు. సభ్యుల ప్రవేశ ద్వారం వద్ద కూర్చొని ఆందోళన చేపట్టగా.. వారిని తరలించేందుకు మార్షల్స్ చేరుకున్నారు. ఈలోగా భారాస ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ.. మీడియా పాయింట్‌కు వెళ్లారు. అక్కడ కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడారు.

రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మంగళవారం ఉదయం 11 గంటలకు అంబేడ్కర్ విగ్రహాలకు వినతి పత్రాలివ్వాలని కేటీఆర్.. పార్టీ శ్రేణులను కోరారు.

**మండలిలోనూ ఆందోళన**

లగచర్ల ఘటనపై చర్చించాలని భారాస ఎమ్మెల్సీలు శాసనమండలిలోనూ డిమాండ్ చేశారు. ప్రాధాన్య క్రమంలో చర్చిద్దామని, బీఏసీలోనూ ప్రభుత్వం ఈ విషయం చెప్పిందని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చర్చకు ఛైర్మన్ నిరాకరించడంతో.. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. ఛైర్మన్ సర్ది చెప్పినా నిరసన కొనసాగించారు. ప్లకార్డులతో 'జై జవాన్..జై కిసాన్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఛైర్మన్ మండలిని మంగళవారానికి వాయిదా వేశారు. భారాస ఎమ్మెల్సీలు ఛైర్మన్ ఛాంబర్ ముందు నిరసన వ్యక్తం చేశారు.



# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎప్పుడు?

- భాజపా ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్తయిందని.. హామీలు నెరవేర్చకుండా ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారని భాజపా శాసనసభా పక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు.''ఆరు గ్యారంటీలు నెరవేర్చేందుకు తగినంత బడ్జెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నారు. అన్ని వాస్తవాలు తెలిసినా అధికారం కోసం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆరు గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ హామీలపై వాయిదా తీర్మానం ఇస్తే స్పీకర్ తిరస్కరించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అధికార పక్షం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తున్నాం'' అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.



# సంధ్య థియేటర్ ఘటన.. బాలుడి ఆరోగ్య పరిస్థితి వెల్లడించిన సీపీ

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌కు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి వచ్చిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినాతో కలిసి బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు.

''13 రోజులుగా బాలుడికి చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నారు. డిసెంబరు 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్‌కు ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నారు. పూర్తిగా కోలుకునేందుకు సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు బులిటెన్ విడుదల చేస్తారు'' అని సీపీ తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




# మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంటు ఏర్పాటు

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

సంగెం మండల కేంద్రంలో శాంతి మండల సమాఖ్య విఓఏ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,(సెర్ఫ్) సమీక్ష సమావేశంలో

ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆహ్వానిస్తూ టీజీరెడ్కో ప్రకటన జారీచేసింది. ఈ సంఘాల ద్వారా పీఎం కుసుమ్ పథకంలో భాగంగా వెయ్యి మెగావాట్లు స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ స్థలాలను ఈ సంఘాలకు లీజుకు ఇస్తారు. రైతులు సొంతంగా లేక ఏదైనా సహకార స్వయం సహాయక సంఘం, కంపెనీ భాగస్వామ్యంతో పొలాల్లో సౌర. విద్యుత్ కేంద్రాలు ఏర్పాటుకు అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారు. 'ప్రధానమంత్రి కిసాన్ ఊర్జ సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్' కింద పొలం గట్లపై లేదా బీడు భూముల్లో ఈ కేంద్రాల ఏర్పాటుతో రైతులకు అదనంగా ఆదాయం వస్తుంది. పాల ఉత్పత్తిదారుల సొసైటీ ఏర్పాటు సర్వే, టెక్స్ టైల్స్ పార్క్ నిరుద్యోగ యువతీ యువకుల సర్వే, కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు, కొత్త స్వయం సహాయ సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఎంటర్ప్రైజెస్, ఇతర అంశాలపై సమీక్ష సమావేశం చేయడం జరిగింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసిజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యదేవి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సంతోషాన్ని అందరితో పంచుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్య దేవి , డిఎం రేడికో మహేందర్ రెడ్డి, టి జి ఎన్ పి డి సి ఎల్ బిక్షపతి, అదనపు గ్రామీణావృద్ధి అధికారి రేణుకాదేవి, డిపిఎంలు ,సరిత, భవాని ,ఎపియం డి కిషన్, శాంతి మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణి, రాజమణి, సిసిలు సురేశ్, కుమారస్వామి,రాజయ్య, ఏలియా, కృష్ణ మూర్తి, సిబ్బంది కృష్ణ, సుజాత, శివరాజు, లావణ్య, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# నగరంపై చలి పులి పంజా

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

నగరంపై చలి పులి పంజా విసురుతోంది. కొన్నేళ్లుగా ఎప్పుడూ లేనంతగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం సిటీ శివార్లలో కనిష్ఠంగా 7 డిగ్రీలకు పడిపోయాయి. వాతావరణం పూర్తిగా పొడిగా మారింది. శీతల గాలులు వణికిస్తూ నగరం కశ్మీర్‌ను తలపిస్తోంది. ఒకటి రెండురోజుల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు పెరిగి చలి తగ్గే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అంటోంది.

**దశాబ్దకాలంలో లేనంతగా..**

నగరంలో దశాబ్దకాలంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 7 డిగ్రీల స్థాయిలో రికార్డయ్యాయి. కానీ సోమవారం 6.4 డిగ్రీలు పటాన్‌చెరులో, ఇబ్రహీంపట్నంలో 6.7 డిగ్రీలు నమోదయ్యాయి. ఈ స్థాయిలో నమోదవడం ఇదే మొదటిసారి. నైరుతిగాలుల ప్రభావం, మరట్వాడ, కర్ణాటక నుంచి వస్తున్న గాలులతో ఉష్ణోగ్రతలు పడిపోయాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ నెలంతా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతూ.. పెరుగుతూ ఉంటాయని తెలిపారు.

హీటర్లకు గిరాకీ..: శివార్లలోని రిసార్టులు, కన్వెన్షన్ సెంటర్లలో వేడుకలు రాత్రిపూట ఎక్కువగా నిర్వహిస్తుంటారు. వేడుకలకు వచ్చిన అతిథులు చలికి వణికిపోకుండా నిర్వాహకులు భారీ పరిమాణంలోని హీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. చలి పెరగడంతో హీటర్ల విక్రయాలు బాగున్నాయని దుకాణదారులు చెబుతున్నారు.

**మధుమేహులూ.. జాగ్రత్త**

ముఖ్యంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మధుమేహం, ధూమపానం అలవాటు ఉన్నవాళ్లలో రక్తనాళాలు ముడుచుకుపోయే ప్రమాదం ఉంటుంది. వీరు బయటికి వెళ్లేటప్పుడు మందపాటి సాక్స్ ధరించాలి. ఉదయం పూట నడకకు వెళుతున్నట్లయితే ఇంట్లోనే వామప్ కసరత్తులు చేసి.. అప్పుడు బయటికి వెళ్లడం మేలు. ఒక్కసారిగా చలిలోకి వెళితే తట్టుకోలేరు. రక్తనాళాల సమస్య తలెత్తుతాయి.

**నిలకడగా విద్యుత్తు వినియోగం..**

ఇంత చలిలోనూ విద్యుత్తు వినియోగం తగ్గిందా అంటే అలాంటిదేమి లేదని విద్యుత్తు అధికారులు తెలిపారు. పైగా నిలకడగా పెరుగుతోందని అన్నారు. సోమవారం 6.4 డిగ్రీలకు పలు చోట్ల ఉష్ణోగ్రతలు పడిపోయాయి. విద్యుత్తు వినియోగం చూస్తే 56 మిలియన్ యూనిట్లుగా ఉంది. గతేడాది ఇదే రోజు 50.08 మి.యూ.గా ఉంది. డిమాండ్ 13.32 శాతం పెరిగింది. విద్యుత్తు కనెక్షన్ల సంఖ్య, లోడ్ పెరగడం, సున్నా బిల్లుల వంటి కారణాలను అధికారులు చెబుతున్నారు.



# ప్రజావాణిలో ఫిర్యాదులు.. అధికారుల పరుగులు

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

కొన్నేళ్లుగా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రేటర్ పరిధిలోని పలుప్రాంతాల్లోని గృహ నిర్మాణ సంస్థ(హౌసింగ్ బోర్డ్) స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. తాజాగా ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తుండటంతో అధికారులు పరుగులు పెడుతున్నారు. ఖాళీ స్థలాల వేలానికి ప్రభుత్వం అనుమతించటంతో అక్రమార్కుల బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. పరిసర ప్రాంతాల ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రజావాణి నుంచి వాటిని హౌసింగ్ బోర్డు కార్యాలయానికి పంపుతున్నారు. తీసుకున్న చర్యలపై నివేదికలు ఇవ్వాల్సి ఉండటంతో అధికారులు ఆఘమేఘాల మీద ఆయా ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. కబ్జాలను నిర్ధారిస్తే తొలగిస్తున్నారు. కూల్చివేతలు చేపట్టకుండా మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ కరవు**

ఖాళీగా ఉన్న ప్లాట్లకు ప్రహరీ నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ కొరవడుతోందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. టెండర్లు నిర్వహించి గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. బోర్డు రికార్డుల మేరకు విస్తీర్ణాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో కొలతలువేసిన తర్వాత గోడలను నిర్మించాల్సిఉంది. పర్యవేక్షణ లేకకొన్ని ప్రాంతాల్లో పది నుంచి పదిహేను అడుగుల విస్తీరం తగ్గించి నిర్మిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్‌లో సుమారు 22 ప్రాంతాల్లో ప్రహరీల నిర్మాణం చేపట్టారు. తగ్గించి నిర్మించడంతో బోర్డు భారీగా నష్టపోతోందని వారు చెబుతున్నారు.

**విక్రయానికిః విధి విధానాలు...**

హౌసింగ్ బోర్డు పరిధిలోని ఖాళీ స్థలాలు(ప్లాట్లు), నివాసాల(ఫ్లాట్లు) విక్రయానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అధికారులు కసరత్తు ముమ్మరం చేస్తున్నారు. ఖాళీ స్థలాలకు ప్రహరీల నిర్మాణం జనవరి చివరి నాటికి పూర్తిచేయాలని నిర్ణయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్లాట్లు, ఫ్లాట్లను వేలం ద్వారా విక్రయించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నారు. వాటిలో కొన్నింటిని గతంలో వేలం నిర్వహించినా అమ్ముడుపోలేదు. అప్పట్లో ఎందుకు విక్రయం కాలేదన్న అంశంపై దృష్టి సారించినట్లు ఓ అధికారి సోమవారం 'ఈనాడు'తో చెప్పారు. వేలం నాటికి పరిస్థితులను చక్కదిద్దటమో లేదా ఆయా స్థితులకు అనుగుణంగా ధరలు నిర్ణయించటమో చేయాల్సి ఉందని వివరించారు.



# పీజీ వైద్య ప్రవేశాల్లో 'స్థానికత'ఉత్తర్వుల రద్దు

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

పీజీ వైద్య ప్రవేశాల్లో స్థానికత నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టు మంగళవారం రద్దు చేసింది. ఎంబీబీఎస్‌లో స్థానిక కోటా కింద రాష్ట్రంలో ప్రవేశాలు పొందిన వారే.. పీజీలో స్థానిక కోటా రిజర్వేషన్‌లకు అర్హులవుతారని, ఇతరులు రాష్ట్రంలో ఎంబీబీఎస్ చదివినంత మాత్రాన పీజీలో స్థానిక కోటా వర్తించదంటూ తెచ్చిన జీవో 148, 149లను కొట్టివేసింది. తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసినవారికి పీజీలో స్థానిక కోటా పరిధిలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని పేర్కొంది.తెలంగాణలో స్థానికులై ఉండి.. రాష్ట్రం వెలుపల ఎంబీబీఎస్ చదివిన, ఇన్‌సర్వీసు (తెలంగాణలో సివిల్ సర్జన్లుగా చేస్తున్న) అభ్యర్థులకు సైతం రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని తెలిపింది. తెలంగాణలో విద్యకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేసింది.

'2021 పీజీ మెడికల్ ప్రవేశాల నిబంధన 8'కి సవరణ చేసి అక్టోబరు 28న తీసుకువచ్చిన జీవో 148, 149లను సవాలు చేస్తూ హైకోర్టులో దాదాపు 98 పిటిషన్‌లు దాఖలయ్యాయి. ప్రస్తుత పిటిషనర్లలో దాదాపు అందరూ ఏపీ, రాజస్థాన్‌లలో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. వీరితోపాటు చైనా తదితర దేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసి తెలంగాణలో ఇన్ సర్వీస్ అభ్యర్థులుగా సేవలందించినవారు కూడా.. తమను స్థానిక కోటా కింద తిరస్కరించడంపై పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస రావులతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి మంగళవారం 106 పేజీల తీర్పు వెలువరించింది.

**రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తిస్తాయి**

''రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాలని కానీ, మార్చాలని కానీ రాష్ట్రపతిని ప్రభుత్వం కోరలేదు. ఈ క్రమంలో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 95మేరకు.. తెలంగాణలో రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తించవన్న వాదన అంగీకారయోగ్యం కాదు. ఆ చట్టంలోని సెక్షన్ 101 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అన్వయించుకోలేదనే వాదన సరికాదు. అందువల్ల చదువులకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు రాష్ట్రానికి వర్తిస్తాయి.

స్థానికత ఆధారంగా రిజర్వేషన్‌లు కల్పించవచ్చుస్థానికత ఆధారంగా రిజర్వేషన్‌లు కల్పించాలన్న విధానం పూర్తిగా తొలగించాల్సినదికాదు. పీజీ కోర్సుల్లో స్థానికత ఆధారంగా ప్రవేశాలు కల్పించవచ్చు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. నాన్‌లోకల్ కేటగిరీలో రాష్ట్రంలో ఎంబీబీఎస్‌లో చేరినవారు స్థానిక కోటా కింద పీజీలో ప్రవేశాలకు అర్హులుకాదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 నుంచి ఇంటర్ వరకు రాష్ట్రంలో చదివినవారికే స్థానిక కోటా కింద ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు లభిస్తాయి. వారికే పీజీ ప్రవేశాల్లో స్థానిక కోటా కింద అర్హత లభిస్తుందన్న వాదన చట్టవిరుద్ధం. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నాలుగేళ్లు స్థానికంగా చదువుకున్నట్లయితే స్థానిక అభ్యర్థిగా పరిగణించాలి. ప్రభుత్వ జీవోలు రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం. రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ చట్టంలోని సెక్షన్ 3(2)కు సైతం విరుద్ధం. 2021 చట్టంలోని నిబంధన 8 ఇన్‌సర్వీసు అభ్యర్థులకు పూర్తిస్థాయి నిషేధం కల్పించలేదు. ఇందులో నిబంధన 1, 6, 8ల మధ్య తేడాలేదు. ఒకసారి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమయ్యాక నిబంధనలను సవరించడం సరికాదు. ఈ కారణాలతో జీవో 148, 149లను కొట్టివేస్తున్నాం'' అని తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

**సుప్రీంకోర్టులో సవాల్**

ఈ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ జీవోలపై విద్యార్థులు కోర్టును ఆశ్రయించడంతో రాష్ట్రంలో కాళోజీ వర్సిటీ పీజీ ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువరించలేదు. మెరిట్ జాబితానూ విడుదల చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న నిర్ణయంతో రాష్ట్రంలో పీజీ కౌన్సెలింగ్ మరింత ఆలస్యం కానుంది. హైకోర్టు తీర్పుపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను వివరణ కోరగా ఏజీ న్యాయ సలహాతో ముందుకెళ్తామని తెలిపారు.




# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

- వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. వెల్టూర్ హరిజనవాడలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఇంటి స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సర్వేలో వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. అంతకుముందు వెల్టూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహంలో విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం హరిజన్ వాడ లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, సర్వే సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు దయ్యాల శేఖర్, నరాల ఆంజనేయులు, గుండెల ఆంజనేయులు, నరాల మోహన్, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.



# జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్రం జీఎస్టీ భారం తగ్గిస్తుందా..?

- ప్రత్యేక ప్రణాళికను అనుసరిస్తారా..?
- పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జీవిత, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) భారం తగ్గిస్తారా..? పన్నుల రూపంలో లాభాపేక్ష లేకుండా, వినియోగదారుల పక్షాన ప్రత్యేక ప్రణాళికను ఏమైనా రూపొందిస్తారా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ మేరకు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రాలు, కేంద్రం నుంచి ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ సమస్యపై సవివరమైన చర్చల తర్వాత.. కౌన్సిల్ సిఫారసు మేరకు సమగ్ర పరిశీలనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ జీఓఎం తమ నివేదికను జీఎస్టీ కౌన్సిల్ కు ఇంకా సమర్పించలేదని అన్నారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత.. ఆరోగ్య బీమా పాలసీలకు పన్ను ప్రయోజనాలపై స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.



# నేలకొండపల్లి,ముదిగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నేలకొండపల్లి,ముదిగొండ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, డి సి షీట్, సస్పెక్ట్ షీట్లు, ఎన్ బి డబ్ల్యూ అమలు, సిసిసి పిటిషన్లు పెండింగ్ అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇటీవల వృద్ధ దంపతులను పథకం ప్రకారం హత్య చేసిన నిందుతులను పట్టుకునేందుకు కేసును చాలెంజ్ గా తీసుకొని చెధించిన పోలీస్ సిబ్బందికి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పకడ్బంది ప్రణాళికతో అందుబాటు లో వున్న సాంకేతికన వినియోగించి కీలకమైన హత్య కేసును అనతికాలంలోనే చేధించారని అన్నారు. అదేవిధంగా సరిహద్దు ల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్ మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి , సిఐలు సంజీవ్, మురళి , రాజు ఎస్సైలు పాల్గొన్నారు.



# దుబాయ్ డెలివరీ బాయ్స్ ఉద్యోగాలకై నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి

- దుబాయ్ డెలివరీ బాయ్స్ ఉద్యోగాలకై నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి ....
- జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి
- ఇండియన్ టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి
- ఈ నెల 20న నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

దుబాయ్ లో డెలివరీ బాయ్స్ గా పని చేయుటకు బైక్ రైడర్స్ కోసం ఈ నెల 20న హైదరాబాద్ విజయనగర కాలనీ లోని మల్లేపల్లి ఐ.టి.ఐ. క్యాంపస్ లో టాం కాం ద్వారా నిర్వహించు ఇంటర్వ్యూకు ఆసక్తి, అర్హత గల వారు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద నమోదు చేయబడిన రిక్రూట్మెంట్ ఏజెన్సీ టామ్ కామ్ అని, దీని ద్వారా తెలంగాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు విదేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రిజిస్టర్డ్ ఏజెన్సీలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నదని తెలిపారు. అభ్యర్థులు 21 నుండి 38 సంవత్సరాల వయస్సు కలిగి తప్పనిసరిగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై, 3 సంవత్సరాల పాతది డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇంటర్వ్యూ కు ఒరిజినల్ పాస్ పార్ట్ తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440050951 / 9440049861 / 94400 51452 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది

- ఖిల్లా ఘనపురం మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందని వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండల మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లగాచర్ల రైతులపై రాజ్యాంగ విరుద్ధంగా కేసులు పెట్టి, రైతులను జైల్లో పెట్టి, రైతులకు పేడీలు వేసిన సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ... మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... లవర్చర్ల రైతులను రాజ్యాంగ విరుద్ధంగా రైతులపై కేసులు పెట్టి రైతు కుటుంబాలను దిక్కులేని వారిగా చేస్తున్న ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, గ్రామ అధ్యక్షులు బాల్ రెడ్డి, చిన్న ఆంజనేయులు గౌడ్, చిన్నారెడ్డి, గొడుగు సత్యం, బుచ్చిబాబు గౌడ్, పెద్ద ఆంజనేయులు గౌడ్, పోలిశెట్టి ప్రతాప్, బాధగాని చెన్నయ్య, పొయ్యికటి చెన్నయ్య, బెస్తా ఆంజనేయులు, బాధగాని కురుమయ్య, గోనెల రామచందర్, కొరిగేల రాజు, తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విధులకు గైర్హాజరైన వైద్యుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- పి.హెచ్.సి వైద్యులపై చర్యలు తీసుకోవాలని డి.ఎం.హెచ్.ఓ. కు ఆదేశం
- రఘునాధపాలెం మండలం మంచుకొండ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పనిచేయడం ఇష్టం లేకపోతే సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం మండలం మంచుకొండ పి.హెచ్.సి. ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంచుకొండ పి.హెచ్.సి. కు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకున్న కలెక్టర్ 15 మంది సిబ్బందికి గాను కేవలం ముగ్గురు ఉండటాన్ని గమనించారు. డ్యూటీ టైంలో ఇద్దరు డాక్టర్లు ఆస్పత్రిలో గైర్హాజరు కావడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి విధులలో ఉండాల్సిన డాక్టర్లు ఎక్కడ ఉన్నారంటూ కలెక్టర్ అక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. వైద్యులతో చరవాణిలో మాట్లాడిన కలెక్టర్ పని చేయడం ఇష్టం లేకపోతే సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిని నమ్మి వచ్చే పేదల పరిస్థితి గురించి ఆలోచించక పోవడం విధుల పట్ల స్పష్టమైన నిర్లక్ష్య వైఖరి అని కలెక్టర్ అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీ.ఎం.హెచ్.ఓ. ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పీహెచ్సీలలో డ్యూటీ పీరియడ్ లో వైద్యుల హాజరును డీఎంహెచ్ఓ నిరంతరం పర్యవేక్షించాలని, డ్యూటీ పీరియడ్ లో వైద్యులు తప్పని సరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్, ల్యాబ్ పరీక్ష నమూనాల రిజిస్టర్లను, మందుల నిల్వలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వార్డులలో రోగుల వివరాలను అడిగారు. ఆసుపత్రిలో ప్రసూతి మహిళా సేవలను, వైద్య సేవలను మెరుగుపరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంత మంది ప్రసూతి మహిళలకు ఆరోగ్య బలమైన మందులు అందిస్తున్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వచ్చిన రోగులకు సాంత్వన కలిగించేలా వ్యవహరించాలని, మంచి మాటలతో వైద్య సేవలు అందించి వారికి నమ్మకం కల్పించాలని వివరించారు. ఆసుపత్రి లోని పేషెంట్ లతో ఆరోగ్య వివరాలు, హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానికంగా వచ్చే వ్యాధ్యుల పట్ల అవగాహన ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మన దేశ ఎగుమతుల్లో సూక్ష్మ, చిన్న పరిశ్రమల ప్రాధాన్యం ఎంత..?

- ఏ మేరకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నారు..?
- పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగం ప్రాధాన్య శాతం ఏ విధంగా ఉందని, చిన్న తరహా పరిశ్రమలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. మంగళవారం ఆయన ఈ మేరకు ప్రశ్న సంధించారు. దీనికి కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు. సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల ఉత్పత్తి ఆధారంగా 202122లో 45.03 శాతం కాగా..202324 నాటికి 45.73 శాతంగా ఉన్నట్లు తెలిపారు.

ఈ రంగంలో ఉత్పత్తులు, సేవల మార్కెట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం 1996లో అంతర్జాతీయ సహకార పథకం ప్రారంభించబడిందని, విదేశాల్లో వాణిజ్య ప్రదర్శనలు/కొనుగోలుదారుల సమావేశాలు వర్క్‌షాప్‌లను నిర్వహించడాన్ని సులభతరం చేసినట్లు చెప్పారు.

**ప్రత్యేకంగా రీయింబర్స్‌మెంట్..**

ఎగుమతిదారులకు రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని, దేశవ్యాప్తంగా 65 ఎగుమతి సులభతర కేంద్రాలు (ఈ ఎఫ్ సి) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ. 12,788 కోట్లు కేటాయించామని.. అనేక పథకాల ద్వారా ఎగుమతులను ప్రోత్సహిస్తున్నామని, వాణిజ్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.

టెక్స్‌టైల్స్ రంగంలో కొన్ని వస్తువులను ప్రోత్సహించడానికి రాష్ట్ర, కేంద్ర పన్నులను 2019 నుండి అమలు చేస్తున్నామని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ( ఎఫ్ టి ఏ )పెంచేలా..ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

**ప్రతి జిల్లాలో ఇలా..**

ప్రతి జిల్లాలో ఎగుమతి సంభావ్యత ఉన్న ఉత్పత్తులను గుర్తి0చి, ఎగుమతి చేయడం, ఉపాధిని కల్పించడానికి స్థానిక ఎగుమతిదారులు, తయారీదారులకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ట్రేడ్ కనెక్ట్ ఇప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించబడిందని, అంతర్జాతీయ వాణిజ్యంపై సమగ్ర సమాచారం అందిస్తూ.. నిరంతరం ప్రోత్సహిస్తున్నామని ఖమ్మం ఎంపీకి వివరించారు.



# విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తికి మెరుగైన వైద్యం అందించాలి

- మాజీ ఎంపీ నామ డిమాండ్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న లక్ష్మీ భవాని కీర్తి అనే విద్యార్థిని ఎలుకల దాడికి గురై గాయాలపాలైన ఘటనపై మంగళవారం నామ నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని నామ డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు, మంచి ఆహారం అందకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎలుకలు కొరికి విద్యార్థులు ఆస్పత్రిపాలవడం అత్యంత బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల హాస్టళ్లలో శుభ్రత, ఆహారం నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థుల కోసం పటిష్టమైన ఆరోగ్య భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక





# నమ్మకం పెంచుతూ వ్యాపారం విస్తరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్ల వాడకం నివారించాలి
- ఇందిరా మహిళా శక్తి యూనిట్ లను క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజలలో నమ్మకం కలిగిస్తూ వ్యాపారాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్ లబ్దిదారులకు సూచించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వశక్తి మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ యూనిట్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కారేపల్లిలో ఇందిర మహిళా శక్తి పథకంలో విజేత ఎస్.హెచ్.జి మహిళ సమైక్య సభ్యురాలు కె. కళమ్మకు మంజూరైన యూనిట్ మణి హోమ్ ఫుడ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. వెన్నెల గ్రామ గ్రూప్ సంఘం సభ్యురాలు కళావతి ఉపేందర్ కు మంజూరై నడుపుతున్న యూనిట్ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ను, సాయిరాం ఎస్.హెచ్.జి సమైక్య సభ్యురాలు టి. రూపకు మంజూరై నడుపుతున్న వర్ష బ్యూటి పార్లర్ సెంటర్ ను, ఇందిర ప్రియదర్శిని గ్రూప్ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మీ కాంతమ్మ సత్యంకు మంజూరైన యూనిట్ మురళీ మెస్, వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీ పాయింట్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మణి హోం ఫుడ్ దగ్గర ఏ పదార్ధాలు అమ్ముతున్నారు, యూనిట్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది, పిల్లలు ఏం చదువుకున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్ష బ్యూటీ పార్లర్ వ్యాపారం ఎలా నడుస్తుంది, పెళ్ళి సమయంలో మేకప్ పనులు ఎలా ఉంటాయి, మేనిక్యూర్ పెడిక్యూర్ వంటి కొత్త సేవలు అందించాలని, పార్లర్ కు వచ్చే కస్టమర్లతో మంచి పేరు డెవలప్ చేసుకోవాలని అన్నారు. మెస్ నిర్వాహకురాలి కోరిక మెరకు మెస్ లో భోజనం చేశారు. కూరలు రుచిగా ఉన్నాయని, భోజనం చాలా బాగుందని కలెక్టర్ కితాబిచ్చారు. వండే పదార్థాలలో శుచి, శుభ్రతను పాటిస్తూ నాణ్యతలో లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్ వాడకుండా నిషేధించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అరటి అకులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. వంట అద్భుతంగా ఉందని ఇదే పద్దతి కొనసాగిస్తూ నమ్మకం పెంచుకుంటూ వ్యాపారం సాగించాలని ఆకాంక్షించారు.వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ఏర్పాటు కోసం రుణం ఎంత తీసుకున్నారు, వ్యాపారం ఎలా జరుగుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పరికరాలు మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారం చేయాలని, పరికరాలు కొనుగోలు చేసే టైంలో నలుగురు దగ్గర ధరలను చెక్ చేసుకోవాలని అన్నారు. మన ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచిస్తూ వ్యాపారం చేయాలని, న్యాయబద్ధంగా ఉండాలని, మన పెట్టుబడి త్వరగా సంపాదించాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిడివో సురేందర్, ఎంఐవో జయరాజ్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ

**పెద్ద అంబర్ పేట్ , తెలంగాణ ముచ్చట్లు:**

నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అన్నారు. పెద్దఅంబర్పేట్ పరిధి లక్ష్మారెడ్డిపాలెంలోని చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం నిరుపేదలకు నిరుపేదలకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి ఆమె కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజేందర్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల దుస్థితిని చూసి సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం నిజంగా హర్షణీయమన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు, వారు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాంతినగర్ మరియు సంతోష్ నగర్ ప్రాంతాలకు చెందిన 150 మంది వృద్ధులు, వికలాంగులకు మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజేందర్ రెడ్డి నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న మాట్లాడుతూ.. నిరుపేదలకు తోచిన రీతిన సాయమందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు, వికలాంగులకు ప్రతీ నెలా నిత్యావసరాలు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని మల్కన్న తెలిపారు. ప్రస్తుతం పెద్ద అంబర్పేట్ పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్న తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు, మున్ముందు మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్లాప్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్, కాలనీ ప్రెసిడెంట్ సామేల్, ప్రాజెక్టు కోఆర్డినేటర్స్ రమేశ్, పూజ, తదితరులు పాల్గొన్నారు




## రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

**మధిర, తెలంగాణ ముచ్చట్లు**

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యురాలు బెజవాడ రవిబాబు మందడపు రాణి అన్నారు.రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అనుబంధ తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్)ఆధ్వర్యంలో మంగళవారం మధిర తహశిల్దార్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు.తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టలపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం,శిలువేరు శ్రీనివాసరావు, మచ్చ వెంకటేశ్వరరావు, రంగు నాగ కృష్ణ, పొన్నవెల్లి అప్పారావు,ఎస్ కే కొండ,సుజాత, పరుచూరి రామారావు,నాగలక్ష్మి, కిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు సమాజానికి స్పూర్తి ప్రదాతలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక వైద్య శిబిరం
- జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ,తెలంగాణ ముచ్చట్లు:**







పెన్షనర్లు సమాజానికి స్పూర్తి ప్రదాతలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా కుటుంబం నాలుగు తరాలుగా ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేస్తున్నామని, పెన్షనర్లు సమాజానికి స్పూర్తి ప్రదాతలని, కష్టాలు ఉన్నప్పుడు, ఆపద సమయాల్లో పెద్దలు ఇచ్చే సలహాలతోనే వాటి నుంచి బయట పడతామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది పడిన శ్రమ ఫలితంగా నేడు సమాజానికి ఒక చక్కటి వ్యవస్థ అందుబాటులో ఉందని అన్నారు. ఒక దరఖాస్తు మా దగ్గరికి వస్తుందంటే అది పరిష్కారమవుతుందని గతంలో అధికారులు చూపించిన నమ్మకం మాత్రమేనని అన్నారు. నేడు జరుగుతున్న అభివృద్ధి గత కొన్ని సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితమేనని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్స్ కు వైద్య చికిత్స అందించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక విభాగం పని చేస్తుందని, సీనియర్ సిటిజన్స్ కు అవసరమైన ఐదు, ఆరు రకాల ప్రత్యేక వైద్యులు ఒకే చోట అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని, దీనిని వినియోగించుకోవాలని, ఈ సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు.సీనియర్ సిటిజన్స్ కోసం జిల్లా కలెక్టరేట్ లో ర్యాంప్ పక్కన ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కు ఏ శాఖతో పని ఉన్నప్పటికీ ఒకే దగ్గర దరఖాస్తులు తీసుకొని, వాటిని సంబంధిత శాఖలకు కేటాయించి పరిష్కారం అయ్యేలా చూస్తామని, వారం రోజుల వ్యవధిలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పెన్షనర్స్ అనుభవం ఉపయోగించుకునేందుకు ప్రతి నెలా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ టాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వచ్చి నూతన ఉద్యోగులకు తమ అనుభవాలు అందించాలని కలెక్టర్ కోరారు.ముందుగా పెన్షనర్స్ తమ అభిప్రాయాలను తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెన్షనర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా కోశాధికారి ఎస్విఎస్ నర్సింహా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య, సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్దన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ , ఎస్.పూర్ణచందర్రావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల
# ముందస్తు అరెస్ట్

- గ్రామ పంచాయతీ కార్మికులంటే ప్రభుత్వానికి అంతా భయమా.
- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.
- గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు.
- గ్రామ పంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ నాయకులు.

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**

టేక్మల్ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్ ఛలో అసెంబ్లీ నిరసన కార్యక్రమాన్నికి సిఐటియు రాష్ట్ర శాఖ పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్మికుల అక్రమ అరెస్టును కార్మికులు మండల గ్రామపంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పెంటయ్య ,నాయకులు సుధాకర్ లు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు కానీ ఇప్పుడు అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో తమ ఉద్యమాన్ని ఆపలేరన్నారు. కార్మికులు గనక రోడ్డుపైకి వచ్చి సమ్మె చేస్తే మండల వ్యాప్తంగా గ్రామాలు చెత్త చదరంతో అపరిశుభ్రంతో కంపుకొడతాయని ఈ ప్రభుత్వానికి మనుగడ ఉండదని గుర్తు చేశారు. ఇప్పటికైనా మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయితీ ల పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పనిచేస్తున్న పంచాయతీ కార్మికులందరినీ ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేసి ప్రభుత్వమే గ్రాండ్ విడుదల చేసి కార్మికుల అకౌంట్లో డబ్బులు వేయాలి
కార్మికులందరినీ పర్మినెంట్ చేసి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, కార్మికుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి కార్మికులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా పది లక్షలు వెంటనే చెల్లించాలని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాలను ప్రజల మద్దతుతో ప్రజా ఉద్యమాలు నిరవధిక దీక్షలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టేక్మల్ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.




## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- వరంగల్ మేయర్ గుండు సుధారాణి

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడారంగానికి విశేష ప్రాధాన్యం కల్పిస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హనుమకొండ జేఎన్ఎస్ ప్రాంగణంలో నిర్వహించిన చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పోటీలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల ప్రాముఖ్యతను గుర్తించి బడ్జెట్లో రూ. 375 కోట్లు కేటాయించారని తెలిపారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ముఖ్యంగా పోటీలలో పాల్గొనే స్పూర్తి కీలకమని చెప్పారు. హనుమకొండ జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రసిద్ధి చెందేలా క్రీడాకారులు ప్రతిభ చూపాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి వారిని మేయర్ పరిచయం చేశారు. హ్యాండ్ బాల్ పోటీతో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ పోలీస్ స్టేషన్ ముదిగొండ

**ముదిగొండ తెలంగాణ ముచ్చట్లు:**




మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను సందర్శించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్.ఈ సందర్భంగా కమిషనర్ కు సీఐ మురళి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. అనంతరం పోలీస్ స్టేషన్ తో పాటు పరిసరాలను పరిశీలించారు.ఆహ్లాదకర వాతావరణంతో పాటు ప్రశాంతతమైన వాతావరణంలో స్టేషన్ను నూతన అంగులతో ఆధునికరించిన ఎస్హెచ్ఓ సీఐ మురళిని మెచ్చుకొని అభినందించారు. అనంతరం సీఐ తో మాట్లాడి క్రైమ్ రేట్ ని అడిగి, తెలుసుకున్నారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిర్యాదులు పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపి సునీల్ దత్, సీఐ మురళికి సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, ఎస్సైలు గజ్జల నరేష్,అనంత రాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు వినతీ పత్రం
# అందజేసినా బిఆర్ఎస్ నాయకులు

**చేవెళ్ళ తెలంగాణ ముచ్చట్లు**

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల అధ్యక్షులు పెద్దొళ్ళ ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిమకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. సిఎం నియోజకవర్గం కొడంగల్ లగచర్లలో రైతుల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఫార్మా విలేజ్ అని, ఇండస్ట్రియల్ కారిడార్ అని, పొంతన లేని మాటలు చెప్పి రైతుల భూములు లాక్కొని ఆదానికి, సిఎం అల్లుని కి అప్పజెప్పాలని కుట్ర చేస్తుండ్రన్నారు. సిఎం తమ్ముడు చేస్తున్న అరాచకాలను, మీ దృష్టికి తెస్తున్నామన్నారు. రైతన్నలపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని, రైతు కుటుంబాలను వేధించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ తో అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నె శివప్రసాద్, వంగ శ్రీధర్ రెడ్డి, బ్యాగరి నర్సింలు, శేరి రాజు మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి జూకన్నా గారి జైపాల్ రెడ్డి మహేందర్ కృష్ణ అబ్దుల్ గని కుమార్ మాణిక్య రెడ్డి శ్యామ్ రావు, మల్లారెడ్డి గూడ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి సత్తయ్య ఎల్లన్న శేఖర్ రాఘవేందర్ రెడ్డి ఆరిఫ్ మియారాంచందర్ తదితరులు



# శ్రీవారి భక్తులకు అలర్ట్

**తెలంగాణ ముచ్చట్లు**

తిరుమల తిరుపతి దేవస్థానం వచ్చే జనవరి 10వ తేదీ నుంచి 19 వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల జారీ తేదీలను ప్రకటించింది. ఇవాళ వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్యతో కలిసి అన్నమయ్య భవన్‌లో సమీక్ష జరిగింది. అందులో టికెట్ల జారీతో పాటు భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాలపై సమగ్రంగా చర్చించారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు : ఈనెల 23న ఉదయం 11 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. మరుసటి రోజు అంటే 24న ఉదయం 11 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల ఎస్ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల కానున్నాయి.మొత్తం 9 కేంద్రాల్లో టోకెన్ల జారీ : 10 రోజులకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుపతిలో 8 కేంద్రాలైన ఎం.ఆర్. పల్లి, జీవకోన, రామానాయుడు స్కూల్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్‌తో పాటు తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో టోకెన్లు కేటాయించనున్నారు. టోకెన్ జారీ కేంద్రాలకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉంటున్నందున వారికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సీఈని ఆదేశించారు.టోకెన్లు లేకుంటే నో ఎంట్రీ : ఈసారి టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతించనున్నారు. టోకెన్లు లేని భక్తులను దర్శన క్యూలైన్లలోకి అనుమతించేది లేదని ఈవో స్పష్టం చేశారు. అలాగే వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 4.45 గంటలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. ఆ రోజు అధిక రద్దీ కారణంగా వేదాశీర్వచనం రద్దు చేశారు. ఏకాదశి రోజు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు దేవదేవుడిని స్వర్ణ రథంపై ఊరేగించనున్నారు. వైకుంఠ ద్వాదశి రోజున ఉదయం 5.30 నుంచి 6.30 వరకు శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం కార్యక్రమం నిర్వహించనున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన సదుపాయం ఉండదని సమావేశంలో నిర్ణయించారు. అదనంగా మూడున్నర లక్షల లడ్డూలు : వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని కేటరింగ్ అధికారులను ఈవో ఆదేశించారు. క్యూలైన్లలో భక్తులకు టీ, కాఫీ, పాలు, ఉప్మా, చక్కెర పొంగలి, పొంగలి పంపిణీ చేయాలని నిర్ణయించారు. అలాగే లడ్డూ ప్రసాదం కోసం ఇబ్బంది తలెత్తకుండా ప్రతిరోజూ అందుబాటులో 3.50 లక్షల లడ్డూలతో పాటు అదనంగా 3.50 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుకోవాలని కూడా సిబ్బందికి సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని టీటీడీ సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి రోజున దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది, రాష్ట్ర పోలీసులు సమన్వయంతో తిరుమలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.



# సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు**

కిమ్స్ ఆసుపత్రిలో సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడిని సీవీ ఆనంద్ పరామర్శించారు. 13 రోజులుగా కిమ్స్ ఆసుపత్రిలో బాలుడు చికిత్స పొందుతున్నాడు. బాలుడిని పరామర్శించిన అనంతరం ఆసుపత్రి బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. సంధ్య థియేటర్ ఘటన జరిగి రెండు వారాలు అవుతుందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రభుత్వం తరఫున నేను హెల్త్ సెక్రటరీ విచ్చేశామని చెప్పారు. రెండు వారాలు నుంచి తీవ్రంగా గాయపడిన చిన్నారికి చికిత్స కొనసాగుతోందన్నారు. ఎలాంటి చికిత్స అందిస్తున్నారో అనే విషయాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన హెల్త్ బులిటెన్‌ను డాక్టర్లు విడుదల చేస్తారని సీవీ ఆనంద్ అన్నారు. ఆరోజు జరిగిన తొక్కిసలాటలో ఆక్సిజన్ అందక మెదడు దెబ్బతిందని వెల్లడించారు. దీంతో బాలుడు రికవరీ కావడానికి సమయం పడుతుందని వైద్యులు తెలిపారని చెప్పారు. వెంటిలేటర్ సహాయంతో ట్రీట్‌మెంట్‌ను సాగిస్తున్నారని సీపీ సీవీ ఆనంద్ తెలియజేశారు. "తొక్కిసలాటలో శ్రీతేజ్ మెదడు దెబ్బతింది. ప్రస్తుతం శ్రీతేజ్ వెంటిలేటర్‌పై ఉన్నాడు. శ్రీతేజ్ కోలుకోవడానికి సమయం పడుతుంది. శ్రీతేజ్ ఆరోగ్యంపై త్వరలోనే బులెటెన్ విడుదల చేస్తారు." సీవీ ఆనంద్, హైదరాబాద్ సీపీ

సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసులు : మరోవైపు సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ లైసెన్సు ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై థియేటర్ యాజమాన్యాన్ని వివరణ కోరారు. 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసుల్లో సూచించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఫ్యామిలీలో రేవతి అనే మహిళతో పాటు ఆమె కుమారుడు జనాల కాళ్ల మధ్యలో పడిపోయి నలిగిపోయారు. దీంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడి సొమ్మసిల్లిపోయారు. వెంటనే తల్లీకుమారుడులను అక్కడే ఉన్న పోలీసులు సీపీఆర్ చేసి బ్రతికించే ప్రయత్నం చేశారు. వెంటనే ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా.. కుమారుడు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం బాలుడిని కిమ్స్ ఆసుపత్రికి పంపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అల్లు అర్జున్‌తో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ అరెస్టు నేపథ్యం : తొక్కిసలాట కేసు నేపథ్యంలో ఈనెల 12వ తేదీన అల్లు అర్జున్‌ను అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయన అత్యవసర పిటిషన్‌గా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అనంతరం హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా.. బెయిల్ ఆర్డర్లు జైలు అధికారికి చేరేసరికి రాత్రి సమయం పట్టడంతో మరుసటి రోజు 13వ తేదీన జైలు నుంచి రిలీజ్ అయ్యారు

# వేములవాడ రాజన్న సన్నిధిలో అపచారం

- వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలింపు
- కాసుల కోసం కోడెలను కబేళాలకు పంపిన కసాయి మంత్రి సురేఖ
- వేములవాడ రాజన్న సన్నిధిలో శాంతి యజ్ఞం నిర్వహించిన
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



**వేములవాడ, తెలంగాణ ముచ్చట్లు**

వేములవాడ రాజన్న ఆలయ కోడెలను మంత్రి కొండా సురేఖ సిఫారసుతో అక్రమంగా కబేళాలకు తరలించిన పాపానికి పాప ప్రక్షాళన ప్రాయశ్చిత్తం కోసం రాజన్న సన్నిధిలో బీఆర్ఎస్ శాంతి యజ్ఞం నిర్వహించారు. హన్మకొండ నుండి తెచ్చిన కోడెలను ఆలయానికి సమర్పించి వేములవాడ మున్సిపల్ ఛైర్మెన్ రామతీర్థపు మాధవిరాజు ఇతర సీనియర్ నాయకులతో కలిసి వేములవాడ గోషాలను శుద్ధి చేసారు. రాష్ట్రంలో బాధ్యతగల మంత్రిగా ఉన్న సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేరాలకు తరలించడంతో బీఆర్ఎస్ ఈ విషయాన్ని బయట పెట్టింది.అమ్మింది కోడెలను కాదు కోట్లాది హిందువుల ఆచారాలను నమ్మకాలను విశ్వాసాలను పరమ శివుడు ఆదిదేవుడు రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి పాప ప్రక్షాళన కోసం ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో వేములవాడకు కోడె మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగులరాకేష్ రెడ్డి మాట్లాడుతూ"పరమేశ్వరుడికి ఆగ్రహం వస్తే మూడో కన్ను ముల్లోకాలు విలయ తాండవం ఆడుతాయిఅలాంటిది ఏకంగా శివుడి వాహనమైన నంది నే కబేళాలకు తరలించి కాంగ్రెస్ పార్టీ తన గొయ్యి తానే తీసుకుందికొండా సురేఖ కాశీకి వెళ్ళినా ఆమె పాపం పోదు ఎందుకంటే స్వయంగా ఆ రాజన్న కోడెనే అపచారం చేసింది కొండా సురేఖ కాదు ఆమె కాసుల సురేఖ, కాసుల కోసం కోడెలను కబేళాలకు పంపిన కసాయి సురేఖ రాజు తప్పు చేసినా మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి ప్రజలను రక్షించుకోవడం కోసమే బీఆర్ఎస్ పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులుఅలాంటి, ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ కాబట్టి, అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా, ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హోమం నిర్వహించి, కోడెను చెల్లించడం జరిగింది.ఈ రాష్ట్ర ప్రజల పేగుబంధమైన బీ ఆర్ ఎస్ పార్టీకి ఈ ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ఉంది కాబట్టే ఈ ప్రయత్నం. కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం రావాలని ఈ ఆలయంలోనే ముడుపులు కట్టడం ఆ దేవుడి ఆశీస్సులతో ఆ కోరిక నెరవేరింది.కొండా సురేఖ చేసిన ఈ పాపం కాశికి పోయినా పోదు. ఎందుకంటే స్వయంగా నంది వాహనాన్నే అపచారం చేశారుబాధ్యతగల మంత్రి పదవిలో ఉండి ఇంకా ఘటన పై సమాధానం చెప్పలేదు. కాబట్టి తక్షణమే, వేములవాడ రాజన్న సన్నిధిలో వరుసగా జరుగుతున్న ఈ అపచారాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. మంత్రి కొండా సురేఖ ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి. లేదా వారే నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి అన్నారు. ఈ కోడెల అమ్మకంలో ప్రధాన పాత్ర ధారులందరి పై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేవుడి సొమ్ము, హుండీ లో భక్తులు సమర్పించిన కానులను 2 కోట్ల రూపాయలు దోచుకొని కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహించి 32 వేల కు ఒక్క బిర్యానీ చొప్పున వంద బిర్యానీలు తిన్నారు. దేవుడి సొమ్ముకే రక్షణ లేదు ఇక ప్రజల సొమ్ముకు రక్షణ ఎక్కడుంది. దేవుడి సొమ్ముకు ధర్మ కర్తగా ఉండాల్సిన ప్రభుత్వమే దేవుడి గల్లాపెట్టెను దొంగతనం చేస్తుంది. దేవుడి కోడెలకు, ఆలయ ఆచారాలకు, దేవుడి సొమ్ముకి ధర్మకర్తగా ఉండాల్సిన దేవాదాయ శాఖ మంత్రే హుండీలకు కన్నాలు వేస్తుంది. మిమ్మల్ని ప్రజలు క్షమించినా ఆ భగవంతుడు క్షమించడు ధర్మం జోలికి వెళ్లిన ఎవ్వరు కూడా బాగుపడలేదు భారత రాష్ట్ర సమితికి ఈ అంశాన్ని రాజకీయం చెయ్యాలని చూడటం లేదు. మాకు రాజకీయాలు చెయ్యడానికి అనేక సమస్యలున్నాయి. కానీ, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి, కేటీఆర్ సూచనల మేరకు ఒక శివ భక్తుడిగా ఓరుగల్లు బిడ్డగా శాంతి హోమం నిర్వహించడం జరిగింది.ప్రజల సొమ్ముకు ధర్మకర్తలుగా ఉండాల్సిన ప్రభుత్వం ఆఖరికి దేవుడి సొమ్ము కూడా ధర్మకర్తలుగా ఉండటం లేదు. ఇంతకంటే ఇంకొకటి ఉంటుందా? దేవుడి మీద ఓట్లు వేసి మాట తప్పిందన్నందుకే మేడారంలో వేలాది చెట్లు నేలకొరిగాయి. ఇటీవల భూకంపం వచ్చింది.ఇప్పుడు ఏకంగా ఆ పరమేశ్వరుడి నంది వాహనాలను, కోడెలను కబేలాలకు తరలించి అత్యంత పాశవికంగా హింసించి హత్య చేశారు. రేపు జరిగే నష్టానికి ఎవరు కారణం. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి దీనికి బాధ్యత వహిస్తూ తక్షణమే స్పందించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.





# వైద్యులు సమయపాలన పాటించాలి

**జగిత్యాల తెలంగాణ ముచ్చట్లు**

వైద్యులు సమయపాలన పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా O.P. సేవలు, ఆన్‌లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంత మంది డెలివరీలు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్స హించాలని డాక్టర్లకు సూచించారు.ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు మరియు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమీషనర్, హాస్పిటల్ సూపరిండెంటెండ్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంస్థపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**భీమదేవరపల్లి, తెలంగాణ ముచ్చట్లు**

సహకార సంస్థపై అసత్య ప్రచారాలు నమ్మొద్దని హన్మకొండ రీజనల్ సహకార మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ సహకార బ్రాంచ్లో ఏజెంటుతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకు సెబీతో జరిగిన చర్చల పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లోబడి మార్చి 2023 వరకు మెచ్యూరిటీ పొందిన ఖాతాదారులు సి ఆర్ సి ఎస్ ద్వారా అప్లై చేసుకున్న వారికి బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అవుతుందన్నారు. సహకార గూర్చి దుష్ప్రచారం చేస్తున్న వారు కోర్టు నిబంధనలు పాటించాలని అన్నారు. కోర్టుకు వెళ్లే వ్యక్తులు కూడా ఫోటోలు ద్వారా అప్లై చేసుకోవచ్చు అని అన్నారు. స్టార్ మల్టీపర్పస్ పేరు మీద మాత్రమే డిపాజిట్లు సేకరిస్తున్నామని వీటిపై అనవసరపు ప్రాంతం అవసరం లేదన్నారు ఖాతాదారులకు సహకార సొసైటీ సిస్టం ద్వారా జనరేటివ్ రసీదులు అందిస్తున్నామని తెలిపారు. చివరి డిపాజిట్ దారుడు వరకు తమ కంపెనీ బాధ్యత వహిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిఎం హరి ప్రసాద్ ములకనూరు మేనేజర్ కుమార్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా సీఎం కప్ - 2024

**మహబూబ్ నగర్ తెలంగాణ ముచ్చట్లు**



రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తో కలిసి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రారంభించారు.. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జెండాను ఎగరవేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన, Ncc విద్యార్థుల, క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ... జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను తేది 17122024 నుండి 20122024, వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 20 మండలాలు ,4 మునిసిపాలిటీల నుండి క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి, క్రమశిక్షణకు, తోడ్పడుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువులో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వారికి ఇష్టమైన ఏదో ఒక క్రీడలు రాణించాలని కలెక్టర్ సూచించారు., క్రీడాకారులు గెలుపు ఓటములను సమంగా స్వీకరించాలన్నారు. గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కృంగిపోవద్దని గెలుపు కోసం ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని జిల్లాకు ఎక్కువ పథకాలు తేవడమే ముఖ్యఉద్దేశమని అన్నారు . క్రీడాకారులకు జిల్లా నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ ఊరుకొండ జట్ల మధ్య టాస్ వేసి ఖో ఖో పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ. గ్రామీణ మండల స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో జిల్లా ఖ్యాతిని పెంపొందించాలని అధిక మొత్తంలో జిల్లాకు పథకాలు సాధించి పెట్టాలని తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్, డి వై ఎస్ ఓ సీతారాం నాయక్, డిఎస్పీ శ్రీనివాసులు, వివిధ క్రీడా అసోసియేషన్ నాయకులు, పీఈటీలు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

# తెలంగాణలోని ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు బిగ్ రిలీఫ్

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు**



తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు హైకోర్టు బిగ్ రిలీఫ్‌ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

స్థానికతపై అసలు వివాదమెందుకంటే? : ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్ 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది.సుప్రీం కోర్టుకు వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం : హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్ వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది.అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు 8,900 : తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.



## అమెరికా క్రైస్తవ పాఠశాలలో కాల్పుల మోత

**ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు**

అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తుపాకుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో ఓ 15 ఏళ్ల విద్యార్థిని కాల్పులకు పాల్పడింది. ఈ కాల్పుల్లో ఇద్దరు చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించారు. మృతుల్లో ఓ టీచర్, విద్యార్థి ఉన్నారు. గాయపడిన వారిలో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులకు పాల్పడిన అమ్మాయి కూడా మరణించింది. అయితే ఆమె 12వ తరగతి విద్యార్థిని అని, బహుశా ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని పోలీసులు చెప్పారు.

**భయాందోళనలు**

ఈ కాల్పులు ఘటనకు సంబంధించిన వివరాలను దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు తెలియజేశారు. 400 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పులు జరిగిన నేపథ్యంలో ఒక్కసారిగా భయాందోళనలు చోటుచేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహనాలు, అంబులెన్స్‌లు, ఫైరింజన్లు పాఠశాలను మోహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాస్తవానికి విస్కాన్సిన్‌లో మైనర్‌లు తుపాకీలు కలిగి ఉండడం నేరం. మరి 17 ఏళ్ల అమ్మాయి దగ్గరకు ఎలా గన్ వచ్చిందో, ఆమె ఎందుకు కాల్పులకు పాల్పడిందో తెలియాల్సి ఉంది.

**తుపాకి సంస్కృతి**

తాజా ఘటనతో అగ్రరాజ్యంలో మరోసారి తుపాకీ సంస్కృతిపై చర్చ సాగింది. తుపాకీ నియంత్రణ, పాఠశాలల భద్రత యూఎస్‌లో ప్రధాన రాజకీయ, సామాజిక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలో పాఠశాలల్లో కాల్పులు ఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు ఓ నివేదిక తెలిపింది.




## రష్యా ఆర్మీ న్యూక్లియర్ హెడ్ మృతి

**తెలంగాణ ముచ్చట్లు**

రష్యాలోని మాస్కోలో జరిగిన బాంబు పేలుడులో ఆ దేశ ఆర్మీ న్యూక్లియర్ డిఫెన్స్ ఫోర్సెస్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఇగోర్ కిరిల్లోవ్ మృతి చెందారు. రష్యాలో అణు, జీవ, రసాయన ఆయుధాల రక్షణ ఆయన అధీనంలోనే ఉంది. కిరిల్లోవ్ నివశించే అపార్టుమెంట్ బ్లాక్ సమీపంలో ఆపిన ఎలక్ట్రిక్ స్కూటర్‌లో పేలుడు పదార్థాలు అమర్చినట్లు అనుమానిస్తున్నారు. ఆ పేలుడులో ఇగోర్‌తో పాటు ఆయన అసిస్టెంట్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు రష్యా ఓ ప్రకటనలో పేర్కొంది.భవనం ముందు శిథిలాలు పడి ఉండగా అక్కడే మంచులో రెండు మృతదేహాలు ఉన్నాయి. పేలుడు ఘటనపై దర్యాప్తు సాగుతోంది. ఇదిలా ఉండగా, కిరిల్లోవ్‌ను తామే చంపినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. దీనివెనుక ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ SBU హస్తం ఉన్నట్లు తెలిపింది. ఘటనాస్థలంలో 300 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించినట్లు రష్యా మీడియా పేర్కొంది. ఈ పేలుడు జరిగిన ప్రాంతానికి వెళ్లే మార్గం, రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్‌కు కేవలం 7 కిలోమీటర్ల దూరంలో మొదలవుతుంది.

**అందుకే చంపేశారా?**

ఉక్రెయిన్‌కు చెందిన కీవ్ ఇండిపెండెంట్ పత్రిక ఇటీవలే ఇగోర్‌పై ఓ సంచలన కథనం ప్రచురించింది. నిషేధిత రసాయన ఆయుధాలను ఉక్రెయిన్‌పై ప్రయోగించేందుకు ఆయనే అనుమతి ఇచ్చినట్లు ఆరోపించింది. ఈ నేరానికిగాను ఉక్రెయిన్ కోర్టు కిరిల్లోవ్‌కు శిక్ష కూడా విధించింది. ఇది జరిగిన 24 గంటల్లోనే ఇగోర్‌పై బాంబు దాడి జరగడం గమనార్హం.2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టిన తర్వాత ఇప్పటివరకు 4800 సార్లు రష్యా రసాయన ఆయుధాలను ప్రయోగించిందని ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ ఆరోపిస్తోంది. క్రూరమైన ఆయుధాలు ఉపయోగించినందుకుగాను కిరిల్లోవ్‌పై బ్రిటన్ ఈ ఏడాది అక్టోబర్‌లో ఆంక్షలు విధించింది.

**రష్యాలో ఉత్తర కొరియా సైనికులు మృతి!**

ఉక్రెయిన్‌పై జరుగుతోన్న యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా సైన్యం పోరాడుతోంది. ఈ క్రమంలో కుర్స్క్ సరిహద్దు గ్రామాల్లో మోహరించిన కిమ్ సైన్యంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు జాడ లేకుండా పోయారు. ఈ మేరకు ఉక్రెయిన్ వివరాలు వెల్లడించింది. దాదాపు 30 మంది చనిపోవడమో లేదా తీవ్రంగా గాయపడటమో జరిగిందని ఉక్రెయిన్ సైనిక నిఘా సంస్థ పేర్కొంది.



## ఇజ్రాయెల్ హమాస్ మధ్య డీల్?

**ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు**

సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం వల్ల పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. హమాస్ మిలిటెంట్ల చెరలోని బందీల విడుదల ఒప్పందంపై జరుగుతున్న చర్చలు చివరిదశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వివరాలను కనెస్సెట్ చట్ట సభ్యులకు ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ వెల్లడించినట్లు సమాచారం.

**రహస్య చర్చలు**

కనెస్సెట్‌లోని విదేశాంగ, రక్షణ కమిటీతో బందీల విడుదలపై కాట్జ్ రహస్యంగా చర్చలు జరిపారు. అయితే, ఆయన రహస్య ప్రసంగం హిబ్రూ మీడియాలో ప్రసారం కావడం గమనార్హం. మరోవైపు గాజాతో కాల్పుల విరమణ, బందీల విడుదలపై చర్చించేందుకు ఇజ్రాయెల్ సాంకేతిక బృందం సోమవారం ఖతార్‌లోని దోహాకు వెళ్లినట్లు తెలుస్తోంది. దోహాలోని హమాస్ సీనియర్ అధికారి సైతం చర్చలు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే మధ్యవర్తులుగా ఉన్న ఈజిప్ట్, ఖతార్‌లకు తెలియజేశామన్నారు.

**ట్రంప్ రాయబారితో నెతన్యాహూ చర్చలు**

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ బందీల విడుదల చర్చలకు నియమించిన రాయబారి ఆడమ్ బోహ్లర్‌తో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు సమావేశమయ్యారని ప్రధాని కార్యాలయం తెలిపింది. ఈ విషయంపై నెతన్యాహు ఇప్పటికే ట్రంప్‌తో మాట్లాడారని వెల్లడించింది. అమెరికా పౌరసత్వం కలిగిన ఏడుగురు హమాస్ మిలిటెంట్ల చెరలో బందీలుగా ఉండగా, అందులో నలుగురు మరణించారని అధికారులు తెలిపారు.

గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ సంస్థ బంధించి గాజాకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలవగా, ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే పలు ఘటనల్లో మరికొందరు మృతి చెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు గాజాలో 45,028 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 1,06,962 మంది గాయాలపాలయ్యారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వ శాఖ పేర్కొంది.



## '1971 యుద్ధంలో భారత్ కేవలం మిత్రదేశమే'

**ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు**

డిసెంబర్ 16న విదయ్ దివస్ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో పెట్టిన పోస్టును బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ న్యాయ సలహాదారు అసిఫ్ నజ్రుల్ తప్పుబట్టారు. ఈ విషయంపై తాను నిరసన తెలియజేస్తున్నానన్నారు. ఆ విజయంలో భారత్ కేవలం మిత్రదేశమే తప్ప మరేమీ కాదన్నారు. నజ్రుల్ చేసిన వ్యాఖ్యలను మహ్మద్ యూనస్ కార్యాలయం రీపోస్ట్ చేసింది.మరోవైపు, యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్ మూవ్‌మెంట్ కన్వీనర్ హస్నత్ అబ్దుల్లా సైతం మోదీ పెట్టిన పోస్ట్‌పై విమర్శలు చేశారు. "ఈ స్వాతంత్ర్యాన్ని భారత్ తమ విజయంగా చెప్పుకోవడం, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, ఏకత్వానికి ముప్పుగా నేను భావిస్తున్నాను. భారత్ వైపు నుంచి వస్తున్న ఈ ముప్పునకు వ్యతిరేకంగా పోరాడటం మనకు అవసరం. మనం ఈ పోరాటాన్ని కొనసాగించాలి." అని హస్నత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**మోదీ పోస్ట్ ఇదే!**

"ఈరోజు విజయ్ దివస్. 1971 యుద్ధంలో భారత్ చారిత్రక విజయానికి దోహదపడిన ధైర్యవంతులైన సైనికుల త్యాగాలను మేము గౌరవిస్తాము. వారి నిస్వార్థ అంకితభావం, అచంచలమైన సంకల్పం మన దేశాన్ని రక్షించాయి. మనకు కీర్తిని తెచ్చిపెట్టాయి. ఈ రోజు వారి అసాధారణ పరాక్రమానికి, అచంచలమైన స్ఫూర్తికి నివాళి. వారి త్యాగాలు తరతరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయి. మన దేశ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతాయి." అని విజయ్ దివస్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**యూనస్ ప్రసంగం- భారత్ ప్రస్తావనే లేదు!**

విజయ్ దివస్ సందర్భంగా డిసెంబర్ 16న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని జాతీయ స్మారకం వద్ద ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్, అధ్యక్షుడు మహమ్మద్ షాహబుద్దీన్ విమోచన యుద్ధ వీరులకు విడివిడిగా నివాళులర్పించారు. అనంతరం దేశ ప్రజలనుద్దేశించి యూనస్ చేసిన ప్రసంగం టీవీలో ప్రసారమయ్యింది. దేశ విముక్తికి యువత సహా ఎందరో ప్రజలు త్యాగాలు చేశారని పేర్కొన్నారు. అయితే, బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, బంగ బంధు ముజిబుర్ రహ్మాన్ పేరును మాత్రం ప్రస్తావించలేదు. బంగ్లాదేశ్ విమోచనానికి ప్రధాన కారణమైన భారత్ పేరును కూడా యూనస్ ప్రస్తావించలేదు. అంతేకాకుండా పాక్ వ్యతిరేక పోరాటంలో బెంగాలీ గెరిల్లాలకు భారత్ చేసిన సహాయాన్ని కూడా యూనస్ ప్రస్తావించలేదు.పాకిస్థాన్ నడ్డివిరిచి ఆ దేశం నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో మొదలైన స్వాతంత్ర్య పోరు భారత్‌పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. భారత సైన్యం పాక్‌ను ఓడించింది. 90 వేలకు పైగా పాకిస్థాన్ సైనికులు ఇండియన్ ఆర్మీ ఎదుట లొంగిపోయారు. అది బంగ్లాదేశ్ అవతరణకు కారణమైంది.




## 'జనరేటర్‌లో పంచదార'లో ఏమాత్రం నిజం లేదు

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు**

డిసెంబరు 14న తన పుట్టినరోజు సందర్భంగా తన పెద్ద కుమారుడు విష్ణు ఇంటికి వచ్చాడని, తనతో ఉండి కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేశారని మోహన్ బాబు భార్య నిర్మల తెలిపారు. ఈ నెల 15న మంచు విష్ణు తన ఇంటి వద్ద జనరేటర్‌లో పంచదార పోయించి, విద్యుత్తు సరఫరా నిలిపివేశారని మనోజ్ ఆరోపించిన దాంట్లో ఏమాత్రం నిజం లేదన్నారు. ఈ మేరకు పహాడీ షరీఫ్ పోలీసులుకు వివరణ ఇచ్చారు. మనోజ్ కంప్లయింట్ చేసిన దానిలో నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. విష్ణు ఫుటేజ్ బయట పెట్టి గొడవ చేసినట్టు, మనోజ్ లేనిపోని అభాండాలు వేసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసిందని వివరించారు.

విష్ణు తన గదిలో ఉన్న సామాన్లు తీసుకున్నారని, చిన్న కుమారుడు మనోజ్‌కు ఈ ఇంట్లో ఎంత హక్కు ఉందో, పెద్ద కుమారుడు విష్ణుకి కూడా అంతే హక్కు ఉందని మంచు నిర్మల వ్యాఖ్యానించారు. విష్ణు ఎటువంటి దౌర్జన్యం కానీ, మనుషులతో కానీ ఇంట్లోకి రాలేదని, గొడవ చేయలేదని తెలిపారు. ఇంట్లో పని చేసేవారు కూడా తామిక్కడ పని చేయలేమని మానేశారని చెప్పారు. ఇందులో విష్ణు ప్రమేయం ఏ మాత్రం లేదని, అంతకు మించి ఇక్కడ జరిగిందేమీ లేదంటూ ఆమె స్పష్టతనిచ్చారు. మంచు మనోజ్ ఏం ఫిర్యాదు చేశారంటే : తల్లి పుట్టినరోజు సందర్భంగా శనివారం విష్ణు తన ఇంట్లోకి వచ్చి గొడవ చేసినట్లు మంచు మనోజ్ ఆదివారం ఓ ప్రెస్‌మీట్‌లో పేర్కొన్నారు. విష్ణు తన ఇంటి వద్ద జనరేటల్‌లో పంచదార పోయించి, విద్యుత్తు సరఫరా నిలిపివేయించి భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపణలు చేశారు. ఆ సమయంలో తాను సినిమా షూటింగ్ ఉన్నానని, కుమారుడి స్కూల్‌లో ఈవెంట్‌కు తన భార్య హాజరైందని తెలిపారు. వాళ్ల అమ్మ పుట్టినరోజు సందర్భంగా కేకు ఇచ్చేందుకు తన సోదరుడు విష్ణు, అనుచరులు రాజ్ కొండూరు, కిరణ్, విజయ్ రెడ్డిలతో పాటు కొందరు బౌన్సర్లతో ఇంట్లోకి ప్రవేశించారని చెప్పారు. జనరేటర్లలో షుగర్ పోయించారని, దాంతో రాత్రి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, దాంతో వారంత ఆందోళను గురైనట్లు వివరించారు. అప్పుడు ఇంట్లో అమ్మ, తొమ్మిది నెలల కుమార్తె, కుమారుడు, అత్తమామలు ఉన్నట్లు తెలిపారు. జనరేటర్లకు సమీపంలో వాహనాలు పార్క్ చేసి ఉన్నాయని, అక్కడే గ్యాస్ కనెక్షన్ ఉందని వాటివల్ల అగ్ని ప్రమాదం సంభవించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.



## సైబర్ వలలో హీరోయిన్ డబ్బులు పోగొట్టుకున్న నటి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

ఓ సినీనటిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించి డబ్బులు దోచుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుందన్‌బాగ్‌లో నివసించే సినీనటి మహిమకు ఈ నెల 6న రంజన్‌షాహీ పేరుతో ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. సినీ నిర్మాతనంటూ పరిచయం చేసుకున్నాడు. కొంత సమయం తర్వాత అతడి సూచనల మేరకు అనిత అనే మరో మహిళ మహిమకు ఫోన్ చేసి తాను సింటా (సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) నుంచి హెచ్‌ఆర్ డైరెక్టర్‌ను మాట్లాడుతున్నానని పరిచయం చేసుకున్నారు.

**ఫారెక్స్ ట్రేడింగ్ పేరిట మోసం - వైద్యుడి నుంచి రూ.11.11 కోట్లు దోచేసిన సైబర్ దొంగలు**

సింటాలో జీవితకాలం పనిచేసే కార్డును రూ.50,500కు అందిస్తున్నామని నమ్మబలికింది. అది నమ్మిన నటి మూడు దఫాలుగా డబ్బు బదిలీ చేశారు. అనంతరం తిరిగి డబ్బులు అడగడంతో మహిమకు అనుమానం వచ్చింది. సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేసి జరిగిందంతా చెప్పారు. రూ.20,200 సైబర్ నేరస్థుల ఖాతాలోకి వెళ్లకుండా పోలీసులు నిలిపివేశారు. మహిమ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆమె హీరో మంచు విష్ణు మోసగాళ్లు సినిమాలో సెకెండ్ హీరోయిన్‌గా కనిపించారు.



## 1109 కుటుంబాలు 190 మంది ఉద్యోగులు

**ఇంటర్నెట్ డెస్క్ ,తెలంగాణ ముచ్చట్లు**

ఐదేళ్ల క్రితం కిష్టాపురంగా చలామణిలో ఉన్న గ్రామం ప్రస్తుతం పెద్దకిష్టాపురం, చిన్నకిష్టాపురం పంచయతీలుగా ఎదిగాయి. ప్రస్తుతం పెద్దకిష్టాపురంలో 653, చిన్నకిష్టాపురం పంచాయతీలో 456 కుటుంబాలు అనగా మొత్తం 1,109 కుటుంబాలు విస్తరించాయి. ఇక్కడ పిల్లలు సెలవుల్లో తల్లిదండ్రులతో పాటు పనిచేస్తూ కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచేవారు. అలా పనులు చేస్తున్న వారికి పేదరికాన్ని జయించాలనే కసితో అక్కడి యువతు కష్టపని ప్రభుత్వ కొలువులు సాధించి పలువూరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**గ్రంథాలయాన్నే నివాసంగా మార్చుకున్న యువకుడు - వరుస కట్టిన 5 ప్రభుత్వ ఉద్యోగాలు**

ప్రస్తుతం ఆయా గ్రామాల నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 81మంది, పోలీస్‌శాఖలో 28 ఉద్యోగాలు సాధించారు. బ్యాంకుల్లో ఎనమిది మంది పనిచేస్తున్నారు. డాక్టర్లుగా 6మంది వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులుగా 6మంది కొలువులు సాధించారు. అటవీ శాఖలో ఇద్దరు పని చేస్తున్నారు. తంతి తపాలా ఉద్యోగులుగా ఇద్దరు, ప్రొఫెసరుగా ఒక్కరు, అసిస్టెట్ ప్రొఫెసరుగా ఒకరు, జూనియర్ అసిస్టెంట్లుగా ఇద్దరు, కేజీబీవీలో ఉపాధ్యాయులుగా 5మంది, ఏఈవోగా ఒక్కరు, బీహెచ్‌ఈఎల్‌లో ఒక్కరు, ఏఈగా ఒకరు, ఐపీఎస్‌లో ఒక్కరు, 13 మంది ఇతర ఉద్యోగాల్లో పని చేస్తున్నారు. 25 మందికి పైగా ఉద్యోగ విరమణ చేసినవారున్నారు. పెద్దకిష్టాపురంలో మొత్తం 70 మంది, అంజనాపురంలో 48మంది, చిన్నకిష్టాపురంలో 43మంది, ప్రభుత్వ ఉద్యోగాల్లో వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నవారు కూడా ఉన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in
బుధవారం 18 –12–2024



# ఎట్టకేలకు గూఢచారి స్పందించాడు..!




అడవి శేష్ హీరోగా దాదాపు ఆరు ఏళ్ల క్రితం వచ్చిన 'గూఢచారి' సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. శశి కిరణ్ తిక్క దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమాకి మంచి స్పందన లభించింది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఆ ఫ్రాంచైజీలో వరుసగా సినిమాలు చేయాలని అడవి శేష్ భావించాడు. అందుకోసం ఇప్పటికే రెండో పార్ట్‌ను ప్రకటించాడు. గూఢచారి 2ను ప్రకటించాడు. సినిమా ప్రకటన వచ్చి చాలా కాలం అయ్యింది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో అసలు ఏం అయ్యింది అంటూ గూఢచారి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ప్రశ్నించారు.

ఎట్టకేలకు గూఢచారి నుంచి స్పందన వచ్చింది. నేడు అడవి శేష్ బర్త్ డే సందర్భంగా సోషల్ మీడియా ద్వారా గూఢచారి 2 సినిమా యొక్క పోస్టర్‌ను విడుదల చేశారు. గన్ పట్టుకుని స్టైలిష్ లుక్‌లో ఉన్న అడవి శేష్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గూఢచారి అనే పదంకు అతను అన్నట్లుగా సోషల్ మీడియాలో ఈ ఫోటోకు కామెంట్స్ వస్తున్నాయి. రెండో గూఢచారిని చూడటం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం అంటూ ఆయన ఫ్యాన్స్‌తో పాటు రెగ్యులర్ ప్రేక్షకులు సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మరో వైపు అడవి శేష్ డకాయిట్ సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాలో హీరోయిన్‌గా మొదట శృతి హాసన్‌ను ఎంపిక చేయడం జరిగింది. కొన్ని రోజుల షూటింగ్ జరిగింది. అయితే ఏదో కారణాల వల్ల శృతి హాసన్‌ను ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పించారు. ఆ సినిమాలో కొత్తగా మృణాల్ ఠాకూర్ వచ్చి జాయిన్ అయ్యింది. సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఏడాది గ్యాప్ ఇచ్చినందుకు గాను గూఢచారి 2, డకాయిట్ సినిమాలు బ్యాక్ టు బ్యాక్ వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రెండు సినిమాలపైనా అంచనాలు భారీగా ఉన్నాయి. అడవి శేష్ చాలా విలక్షణ హీరో అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తారు.

# బేబి బంప్‌తో రాధిక ఆప్టే



'రక్త చరిత్ర' ఫేం రాధిక ఆప్టే నట ప్రతిభ గురించి చెప్పాల్సిన పని లేదు. వరుసగా సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటించి తనదైన ముద్ర వేసిన రాధిక బోల్డ్ ప్రదర్శనలతోనే కాకుండా బోల్డ్ గా మాట్లాడటంలోను ప్రసిద్ధి చెందింది. అంతేకాదు నిరంతరం బోల్డ్ ఫోటోషూట్లతో వెబ్ ని షేక్ చేయడం తన హాబీ. ఇటీవలే రాధిక ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అందుకు సంబంధించిన ఫోటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఇప్పుడు ప్రసవం ముందు తన కష్టం గురించి రాధిక 'వోగ్ ఇండియా'తో ఇంటర్వ్యూలో వెల్లడించింది. వారంలో డెలివరీ ఉండగా, బేబి బంప్ ఫోటోషూట్ కోసం తాను ఏం చేసిందో కూడా రాధిక చెప్పింది. సరిగ్గా డెలివరీకి ఒక వారం ముందు ఫోటోషూట్ కోసం బేబీ బంప్‌తో తాను ఎలా ప్రిపేరైందో రివీల్ చేసింది. అప్పటికే బరువు అసాధారణంగా పెరిగానని, అదుపు తప్పిన బరువుతో పోరాడానని తెలిపింది. ప్రెగ్నెన్సీ సమయంలో తన రూపురేఖలు మారిపోయాయని కూడా రాధిక తన కష్టాన్ని గుర్తు చేసింది. నిజానికి మొన్న అక్టోబర్‌లో రాధికా ఆప్టే ఫిల్మ్ ఫెస్టివల్‌లో తన బేబీ బంప్‌ను ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇటీవల వోగ్ మ్యాగజైన్ కోసం ఫోటో షూట్‌లో తన బేబీ బంప్‌ను అందంగా ప్రదర్శించింది. డెలివరీకి వారం ముందు వోగ్ సాహసాన్ని కూడా ప్రశంసించి తీరాలి. కానీ ఈ ఫోటోషూట్ లో ఎంతో నేచురల్ గా కనిపించి ఆకట్టుకుంది. బరువు పెరగడం ఎంతటి ఇబ్బందికరంగా ఉంటుందో కూడా రాధిక చెప్పింది. ఇంత బరువు పెరగడం నేను ఎప్పుడూ చూడలేదు. నా శరీరం ఉబ్బిపోయింది.. నొప్పులు భరించాను.. నిద్ర లేక కష్టపడ్డాను.. అని తన ఫీలింగ్స్ ని కూడా బయటపెట్టింది. కొత్త తల్లిగా కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నానని తెలిపింది. 2025 ఫిబ్రవరి చివరినాటికి లండన్‌లో తన భర్తతో ఉండాలని యోచిస్తున్నట్లు తెలిపింది. అక్టోబర్‌లో లండన్ ఫిల్మ్ ఫెస్టివల్ రెడ్ కార్పెట్‌పై నడుస్తున్నప్పుడు రాధికా ఆప్టే తన బేబీ బంప్‌ను ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఫిల్మ్ ఫెస్టివల్‌లో తన సినిమా `సిస్టర్ మిడ్‌నైట్` షో ప్రీమియర్ కోసం రాధిక హాజరైంది. ప్రఖ్యాత వోగ్ ఇండియా మ్యాగజైన్ కోసం అద్భుతమైన ఫోటోషూట్‌లో పాల్గొనడమే గాక తన బేబీ బంప్‌ను ప్రదర్శించిన రాధికపై ప్రశంసలు కురిసాయి. రాధిక బ్రిటీష్ వయోలినిస్ట్, స్వరకర్త బెనెడిక్ట్ టేలర్‌ను 2012 లో వివాహం చేసుకుంది. ఈ జంట వినోద పరిశ్రమలో పనిచేస్తున్నప్పటికీ ఎక్కువగా కలిసి కనిపించరు. బెనెడిక్ట్ ప్రైవసీని ఇష్టపడతారు.



# భారత మహిళల పరాజయం



వెస్టిండీస్ మహిళల జట్టుతో మంగళవారం జరిగిన రెండో టీ20లో భారత్ 9 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. స్మృతి మంధాన (62), రిచా ఘోష్ (32) మెరవడంతో మొదట భారత్ 9 వికెట్లకు 159 పరుగులు చేసింది. హేలీ మాథ్యూస్, అఫీ ఫ్లెచర్, డాటిన్, చినెలీ తలో రెండు వికెట్లు పడగొట్టారు. హేలీ మాథ్యూస్ (85 నాటౌట్) చెలరేగడంలో లక్ష్యాన్ని వెస్టిండీస్ 15.4 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. విండీస్ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమమైంది. చివరి టీ20 గురువారం జరుగుతుంది.

## మంధానాకు రెండో ర్యాంకు

దుబాయ్: భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఐసీసీ వన్డే, టీ20 ర్యాంకింగ్స్‌లో పురోగతి సాధించింది. మంగళవారం ప్రకటించిన వన్డే బ్యాటింగ్ జాబితాలో మంధాన మూడు స్థానాలు మెరుగై రెండో ర్యాంకు కైవసం చేసుకుంది. టీ20 బ్యాటింగ్‌లో ఒక స్థానం మెరుగైన మంధాన.. మూడో ర్యాంకు సాధించింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, సోఫీ డివైన్ (న్యూజిలాండ్) సయుక్తంగా పదో స్థానంలో ఉన్నారు. వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ అయిదో స్థానంలో నిలిచింది. టీ20ల్లో దీప్తిశర్మ 2 స్థానాలు మెరుగై రెండో ర్యాంకు సాధించింది. రేణుక సింగ్ అయిదో స్థానంలో కొనసాగుతోంది.



# హరియాణాకు యూపీ షాక్

ప్రో కబడ్డీ సీజన్-11లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న హరియాణా స్టీలర్స్‌కు యూపీ యోధాస్ షాక్ ఇచ్చింది. మంగళవారం ఆ జట్టు 31-24తో హరియాణాను ఓడించింది. హోరాహోరీగా సాగిన తొలి అర్ధభాగంలో యూపీ 15-13తో స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. బ్రేక్ తర్వాత హరియాణా జోరు పెంచింది. యూపీ కూడా తగ్గలేదు. మరోసారి ప్రత్యర్థిని ఆలౌట్ చేసి మ్యాచ్‌లో వెనకబడకుండా చూసుకుంది. ఆఖర్లోనూ అదే దూకుడుతో విజయాన్ని సొంతం చేసుకుంది. భవానీ రాజ్‌పుత్ (11) యూపీ తరపున సత్తా చాటాడు. 20 మ్యాచ్‌ల్లో పదకొండో విజయంతో యూపీ ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 35-26తో బెంగళూరు బుల్స్‌ను ఓడించింది. అర్జున్ దేశ్‌వాల్ (17) జైపూర్‌ను గెలిపించాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in